




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

శనివారం | 23 ఆగస్టు 2025 | పేజీలు 8


## మాజీ మంత్రి శిద్దా నివాసంలో
# వైభవంగా వరలక్ష్మి వ్రత వేడుకలు





8 లో...



ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన సీపీ రాధాకృష్ణన్‌ను శుక్రవారం న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, సహచర పార్లమెంట్ సభ్యులు ఉన్నారు.

# రూటు మార్చిన కలెక్టరమ్మ

- జిల్లా పాలనపై ఉడుంపట్టు
- కొద్దిరోజులుగా కొత్త పంథా అమలు
- వరుస సమీక్షలు, పురోగాభివృద్ధి, సత్ఫలితాలపై ఆరా
- పనిచేయని అధికారులకు మాస్ వార్నింగ్‌లు
- కొన్ని శాఖల పనితీరుపై తీవ్ర అసంతృప్తి
- పద్ధతి మార్చుకొని పని చేయాలని ఆదేశాలు
- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరికలు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తన పరిపాలన శైలిని కొద్దిరోజుల నుంచి మార్చారు. ప్రశాంతంగా ఉండే కలెక్టరమ్మకు అధికారులు కోపం తెప్పిస్తున్నారు. అందుకు కారణం వారి ఉద్యోగ బాధ్యతను మరిచిపోవడమే. గతంలో ప్రశాంత వాతావరణంలో జరిగే వివిధ ప్రభుత్వ శాఖల సమీక్షలు.. నేడు గరంగరంగా జరుగుతున్నాయి. అధికారుల పని తీరుపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. పద్ధతి మార్చుకొని పని చేయండంటూ నిర్లక్ష్యపు అధికారులకు మాస్ వార్నింగ్‌లు ఇస్తున్నారు. గత కొద్ది రోజుల నుండి కలెక్టర్ సమీక్షలో జరుగుతున్న తీరు ఇది. శుక్రవారం జరిగిన వివిధ శాఖల సమీక్షల్లో కూడా కొందరు అధికారుల తీరుపై తీరుపై కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆగ్రహం వ్యక్తం చేశారు.

పైనుంచి పట్టించుకునే వారు లేరు.. కింద స్థాయిలో పనిచేసే వారు లేరు అన్నట్లుగా ఉంది పరిస్థితి. మీ నిర్లక్ష్యం వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుంది. సిగ్గుగా లేదా..? ఉన్నతస్థాయిలో ఉన్న మీరు క్షేత్రస్థాయి పరిస్థితిని పర్యవేక్షించకుండా ఏమి చేస్తున్నట్లు... పద్ధతి మార్చుకోకపోతే ప్రభుత్వానికి మిమ్ములను సరెండర్ చేస్తాను' అని వైద్యశాఖ ఉన్నతాధికారులను కలెక్టర్

మిగతా 8లో



## సజావుగా స్త్రీశక్తి పథకం
# అమలు చేస్తున్నాం

### ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
### మహిళా ప్రయాణీకులకు త్వరలో స్మార్ట్‌కార్డులు
### బాపట్ల డిపో, గ్యారేజ్‌లను సందర్శించిన ఆర్టీసీ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరమలరావు

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వాతంత్ర్య దినోత్సవం రోజు ప్రారంభించిన స్త్రీ-శక్తి పథకం సజావుగా జరుగుతుందని ఆర్టీసి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరమలరావు తెలిపారు. ఆర్టీసి అధికారులతో కలిసి శుక్రవారం ఆయన బాపట్ల డిపో, గ్యారేజీలను సందర్శించారు. డిపోకు సంబంధించిన భూముల వివరాలు, లీజు అగ్రిమెంట్లు, ఇతర అంశాలపై స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి డిపోలో ప్రయాణికులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. స్త్రీశక్తి పథకం ద్వారా ఉచిత బస్సు సర్వీస్‌లు ఏవిధంగా ఉన్నాయని డిపోలో ప్రయాణీలను అడిగి తెలుసుకున్నారు. బస్సులు రద్దీగా ఉంటున్నాయని ఉచిత సర్వీస్ ఎంతో ఉపయోగంగా ఉందని తెలి పారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఉచిత బస్సు సర్వీస్‌లు గురించి పక్క రాష్ట్రాలలో అధ్యయ నం చేసి కొద్దిపాటి పొరపాట్లు కూడా దొర్లకుండా చేశామన్నారు. ఇటీవల కళ్యాణదుర్గం, రాయదుర్గం సందర్శించిన సమయంలో ఉచిత ప్రయాణం గురించి మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారన్నారు. ప్రభుత్వ ఆసుప్రతికి వెళ్ళి ఉచితంగా మందులు తెచ్చుకునేందుకు ఉచిత ప్రయాణం ఎంతో ఉపయోగంగా ఉందని వారు సంతోషంతో చెప్పటం ఆనందం కలిగించిందన్నారు. ప్రతి మహిళకు

మిగతా 8లో

# ఎరువుల అక్రమ రవాణాను నియంత్రించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడికి తెలియచేశారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌తో కలసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో ఎరువుల సరఫరా, నిల్వలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా ఈ సాగుకు సరిపడా ఎరువులను అన్ని జిల్లాల్లోనూ రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. రైతులందరికీ ఎరువులు సరఫరా అయ్యేలా అధికారులు

మిగతా 6లో





- రైతులందరికి ఎరువులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి చర్యలు: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, విభిన్న ప్రతిభావంతుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ఎస్సీ, ఎస్టీ, విభిన్న ప్రతిభావంతుల కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశారు. ప్రతి నెల నాలుగో శుక్రవారం ఎస్సీ ఎస్టీ విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ గ్రీవెన్స్ లో ప్రధానంగా పెన్షన్ నిలుపుదల జరిగిందని పునరుద్ధించాలని అర్జీలు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రి వెరిఫికేషన్‌లో తొలగించిన వికలాంగుల పింఛన్ దారులకు మరో అవకాశం కల్పిస్తామన్నారు. విభిన్న ప్రతిభావంతులు పెన్షన్ల కొరకు మండల ఎంపీడీఓ లు,మున్సిపల్ కమిషనర్ల దగ్గర అప్పీల్ చేసుకోవచ్చున్నారు. విభిన్న ప్రతిభావంతులకు తిరిగి వెరిఫికేషన్ ద్వారా పింఛన్లు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కార్యకర్త కుటుంబానికి మంత్రి అనగాని ఆర్థిక సాయం

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని కనగాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గోరంట్ల సుబ్బారావు శుక్రవారం అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఆయన మట్టి ఖర్చుల నిమిత్తం రాష్ట్ర రెవెన్యూ స్టాంప్, శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు, అనగాని శివప్రసాద్ సూచనతో చెరుకుపల్లి మండల పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు ఆధ్వర్యంలో 10,000 రూపాయలు గ్రామ టిడిపి నాయకులకు పంపగా వారు సుబ్బారావుకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు,క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు రాము,పంచమర్తి వీర రాఘవయ్య, మాచర్ల భాను, మంద్ర శీను, ఆలా చిన్న ప్రసాద్, మాచర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గుంటూరు పట్టణ వాస్తవ్యులు భవాని ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ నల్లూరి నాగేశ్వరరావు జిల్లా "ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,విశ్రాంత ఉపాధ్యాయులు కొడాలి లక్ష్మీ కాంతా రావు అభ్యర్ధన మేరకు భట్టిపోలు మండలంలోని వెల్లటూ రు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లయిన ఎంపీపీఎస్ వెల్లటూరు(జి సి), ఎంపీపీఎస్ వెల్లటూరు(ఎల్ ఈ),ఎంపీపీ ఎస్ వెల్లటూరు(హెచ్ డబ్ల్యు) మరియు ఎంపీపీ ఎస్ భట్టిప్రోలు(ఎంజీఎస్)పాఠశాలలలోని విద్యార్థులకు స్టీలు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్ దేవరాజ్,జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.అరుణ కుమారి,వి.సురేష్ కుమార్,జెపి పున్నయ్య, తదితర ఉపాధ్యాయులు , గ్రామ స్తులు పాల్గొన్నారు.విద్యార్థులకు,శుభ్రత, ఆరోగ్యం,నీటి విని యోగం, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమము చేపట్టినట్లు దాత యన్.నాగేశ్వరరావు తెలియజేశారు.

## గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి: ఎస్ఐ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గణేష్ ని విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని భట్టిప్రోలు ఎస్ ఐ.ఎం శివయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడు తూ భట్టిప్రోలు మండల ప్రజలకు,వినాయక చవితి పండుగ సందర్భంగా పబ్లిక్ ప్రదేశాలలో మండపాలు-పందిళ్లు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించుకునేవారు,నిర్వాహకులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన వెబ్‌సైట్ ద్వారా"సింగిల్ విండో"విధానంలో ఆన్‌లైన్‌లో విగ్రహ,ప్రతిష్ట వివరాలు, నిర్వాహకుల, నిమజ్జన తేది లతో సహా పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలన్నారు. పబ్లిక్ ప్రదేశాలలో అనుమతి లేకుండా వినాయక మండపాలు, పందిళ్లు ఏర్పాటు చేయవద్దని,భట్టిప్రోలు ఎస్ఐ శివయ్య తెలియజేశారు.

## అంకమ్మరావుకు నివాళులర్పించిన రవి



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని ఆరేపల్లి గ్రామపంచాయతీ వాక వారి పాలెం కి చెందిన వాకా అంకమ్మ రావు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కొనకాల రవి కిరణ్ అంకమ్మ రావు పార్థీవదేహాన్ని కి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మట్టిక ర్చులకు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేక ప్రసాద్, గణేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పింఛన్లపై తప్పుడు ప్రచారం తగదు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: దివ్యాంగుల పింఛన్లు కూటమి ప్రభుత్వం తొలగిస్తుంది అంటూ తప్పుడు ప్రచారం చేయటం తగదు అని చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు అన్నారు. శుక్రవారం చెరుకుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అడ్డదారిలో సదరం సర్టిఫికెట్లు తీసుకుని పెన్షన్ పొందుతున్నవారిపై ఇటీవల జరిపిన పునఃపరిశీలన లో వారు అనర్హులుగా తేలింది వారి పెన్షన్లు మాత్రమే తొలగి ఓస్తున్నారు అని ఆయన అన్నారు. అన్నివిధాలా పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండి... ఎలాంటి వైకల్యం లేకుండానే కొంతమంది పెన్షన్ పొం దుతున్నట్లు పరిశీలనలో తేలింది. కూటమి ప్రభుత్వం అన ర్హులైన పెన్షన్లు గుర్తించటానికి ప్రత్యేక వైద్య బృందాలను నియ మించి నకిలీ పెన్షన్లను మాత్రమే తొలగించారు. అర్హులైన పెన్షన్లు యధావిధిగా కొనసాగుతాయని, దివ్యాంగులు ఎవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆయన అన్నారు. వారికి పంపించిన నోటీసులు సైతం వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు అని ఆయన తెలిపారు.

## సొసైటీల ద్వారా రైతులకు ఎరువులు పంపిణీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రైతులేనిదే రాజ్యంలేదని అలాంటి రైతులకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైతు సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని జడ్పిటిసి సభ్యులు నర్రాసుబ్బయ్య తెలియజేశారు. ఈ మేరకు మండల కేంద్రమైన నిజాంపట్నంలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఎదురుగా సొసైటీ ద్వారా ప్రభుత్వం రేటుకు రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భముగా సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ టిడిపి నేత అనగాని శివప్రసాద్ యొక్క కృషితో నియోజకవర్గంలో రైతులకు ఎరువులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు మైలా నరేష్ యాదవ్, డైరెక్టర్లు కేసన మోహనరావు, కన్నా మీరయ్య, నిజాంపట్నం టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖాదర్ బాబు, ఫైబర్ బోట్లు అసోసియేషన్ అధ్యక్షులు నాయుడు గోపి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పచ్చ పట్ల గంగరాజు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాదుల సదస్సును జయప్రదం చేయాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: ఈ నెల 30 31 తేదీలలో గుంటూరు నందు జరుగనున్న ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర సదస్సులను విజయవంతం చేయాలని సీనియర్ న్యాయవాది మాజీ ప్రభుత్వ సహాయ న్యాయవాది దారం సాంబశివరావు రేపల్లె పట్టణ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మెండు వెంకట సుబ్బారావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక న్యాయస్థానాల ఆవరణలో రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదులతో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని న్యాయవ్యవస్థను మానవ హక్కులను పరిరక్షించుకోవలసినటువంటి బాధ్యత న్యాయవాదులపై ఉందన్నారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.సదస్సుకు రాజ్యాంగ నిపుణులు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు న్యాయమూర్తులు హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దోవా రమేష్ రాంజీ, దాసరి శ్రీవల్లి, కట్టుపల్లి మేరీ, కర్ర ప్రతాప్, జమీర్, మునిపల్లి సుబ్బయ్య, పి నాగాంజనేయులు, రేవు నాగరాజు, పమిడిపాటి భూషణం, ఒడుగు రాంబాబు, బడుగు ఫణికుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులోని విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధి లోని భట్టిప్రోలు,అద్దేపల్లి గ్రామాలలో శనివారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని సబ్ స్టేషన్ ఏఈ ఎం శాంత కుమారి శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ మెయిన్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం గం 8 ల నుండి మధ్యాహ్నం గం 2 ల వరకు భట్టిప్రోలు పంచాయతీ పరిధిలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆమె తెలిపారు.



## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలంలోని పెసర్లంక గ్రామంలో వ్యవసాయ ఉద్యాన, ప్రకృతి వ్యవసాయ శాఖల అధికారులు బహుళ పంటల సాగు, వ్యవసాయ సాంకేతికత మరియు పకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించినారు. రేపల్లె ఏ డి ఏ అద్దేపల్లి లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం. సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని తెలిపారు. రైతులు భూమి వారి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రకృతి వ్యవసాయ పద్ధతు లేనటువంటి నవధాన్యముల సాగు (365 రోజులు పైరుని కప్పి ఉంచే విధా నం) మరియు ఎరువులకు బదులుగా ఘనజీవామృతం ద్రవ జీవమృతం వాడాలి అని సూచించారు. పురుగుమ ందులకు ప్రత్యామ్నయంగా పకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా తయారు చేసే వివిధ రకాల కషాయాలు వాడాలి అని తెలియజేశారు. కార్యక్రమంలో మండల తాసిల్దారు వెంకటేశ్వరరావు,మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్ర బాబు, ఉద్యాన అధికారి జి.కళ్యాణ్ చక్రవర్తి, ఏ ఇ వో, వి ఏ ఏ , వి హెచ్ఏ లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతు సోదరులు పాల్గొన్నారు.



## అసోసియేషన్‌తో అంగీకారానికి సహకరించండి

బాపట్ల టౌన్ మేజర్ న్యూస్: కొత్త కూలి ఒప్పందం అమలుకు అసోసియేషన్ తో సంప్రదింపులు జరిపి అంగీకారానికి సహకరించాలని బాపట్ల కార్మిక శాఖ కార్యాలయం ఇన్చార్జ్ జూనియర్ అసిస్టెంట్ కు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అర్జీ అందించారు. బాపట్ల కార్మిక శాఖ అధికారి సాయి జ్యోతి కు అర్జీ అందజేయమని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా బాపట్ల కిరాణం మర్చంట్ అసోసియేషన్ హోల్‌సేల్ దుకాణాలు, పట్టణ కిరాణా సిమెంట్ ముఠావర్కర్స్ యూనియన్ ఎత్తుబడులు దిగుబడులు చేస్తూ జీవనం సాధిస్తున్నారని ఈ క్రమంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పాత కూలీపై కొత్త కూలి ఒప్పందం చేసుకోవడం జరిగిందని. పాత కూలి ఒప్పందం ఆగస్టు 15న ముగిసిందని నూతన కూలి ఒప్పందం అమలుకు ఈనెల 8న 19న మర్చంట్ అసోసియేషన్ వారితో కలిసి సంప్రదింపులు చేశారు. కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి బత్తుల అశోక్, అధ్యక్షులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, కార్యదర్శి ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో తహసీల్దార్ సమావేశం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీఫ్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి, ప్రకాశం జిల్లా వారి ఆదేశములు ప్రకారం అసెంబ్లీ నియోజక వర్గంలోని ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వారి ప్రతి నెల ఎలెక్టోరల్ రోల్‌పై రాజకీయ ప్రతి నిధులతో సమావేశంను ఏర్పాటుచేయమని ఆదేశా లను జారీ చేశారు. వారి ఆదేశాల ప్రకారం 107-సంతనూతలపాడు (యస్.సి), అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని 1.చీమకుర్తి మండలము 2.సంతనూతలపాడు మండలం 3.మద్దిపాడు మండలం 4.నాగులుప్పలపాడు మండలంలోని రాజకీయ పార్టీ ప్రతి నిధులతో శుక్రవారం చీమకుర్తి తహసీల్దారు కార్యాలయంలో సమావేశము జరిగింది. ఈ సమావేశంలో ఇఆర్వో అధ్యక్షతన అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్‌స్టేషన్ నందు 1200పై బడిన పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించి చీమకుర్తి మండలంలో 4 కొత్త పోలింగ్ స్టేషన్‌లు సంతనూతలపాడు మండలంలో 5 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పడు చేస్తున్నాము. ఒక పోలింగ్ స్టేషన్ నుండి మరొక పోలింగ్‌స్టేషన్‌కు ఓట్లులను చీమకుర్తి మండలము నందు 750ఓట్లు, సంతనూతలపాడు మండలము నుండి 548 ఓట్లను వేరొక పోలింగ్ స్టేషన్‌కు మార్పు చేస్తున్నమని సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, 107-సంతనూతలపాడు (యస్.సి), అసెంబ్లీ నియోజక వర్గం వారు అయిన యస్.వర కుమార్, అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి & చీమకుర్తి తహసీల్దారు ఆర్.బ్రహ్మయ్య, అసిస్టెంట్ చీమకుర్తి మున్సిపల్ కమీషనర్ వై రామకృష్ణయ్య, అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి & తహసీల్దారు, సంతనూతలపాడు యస్.యల్. నారాయణ రెడ్డి అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి & తహసీల్దారు, మద్దిపాడు సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వర రావు, అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి & తహసీల్దారు, నాగులుప్పలపాడు మండలము వారు ఆయన కే.ప్రవీణ్ కుమారు, చీమకుర్తి ఎన్నికల ఉపతహసీల్దారు పి.అరుణ, రాజకీయ పార్థి ప్రతి నిధులు నాలుగు మండలముల ఎన్నికల కంప్యుటర్ ఆపరేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల విగ్రహాల ఏర్పాటుకు అనుమతి పొందాలి: ఎస్ఐ




కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే వినాయక చవితి వేడుకల నేపథ్యంలో భక్తులు పాటించాల్సిన నియమ నిబంధనలు గణేష్ ఉత్సవంకు ఆన్లైన్ అనుమతి పొందాలని కొత్తపట్నం ఎస్ఐ ఈ. సుధాకర్ తెలిపారు. వినాయక చవితి వేడుకలలో పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేయాలనుకునే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. వినాయక చవితి పండుగకు పోలీస్ శాఖ ప్రత్యేకంగా సింగిల్ విండో సిస్టం ద్వారా గణేష్ ఉత్సవాలకు అనుమతులను పొందే విధానం గణేష్ ఉత్సవ వెబ్సైట్ నందు మంటపం ఏర్పాటు చేయదలచిన కమిటి సభ్యుల వివరాలు, ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీసు స్టేషన్ పరిధిలోకి వస్తుంది. విగ్రహం ఎత్తు, మంటపం ఎత్తు, విగ్రహ నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలి. ఈ అనుమతులు పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ఆన్ లైన్ లో దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓకి సమర్పించబడుతుంది. ఎస్‌హెచ్ఓ తనిఖీ చేసి ఏర్పాటు సురక్షితంగా నిబంధనలకు అనుగుణంగా ఉన్నట్లుగా తేలితే, క్యూ ఆర్ కోడ్ కలిగిన నిరభ్యంతర పత్రాన్ని జారీ చేస్తారు. ఈ పత్రాన్ని ప్రింట్ చేసి గణేష్ మంటపంలో ఉంచాలి. నిర్వాహకులు గణేష్ ఉత్సవ వెబ్సైట్ సేవలు వినియోగించుకోవాలనీ తెలిపారు.

# అంతరాష్ట్ర దొంగ అరెస్టు

## 102 గ్రాముల బంగారం, 230 తులాల వెండి, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బల్లికురవ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముక్తేశ్వరం పంచాయతీ రామాంజనేయపురం గ్రామంలో ఈ నెల 5వ తేదీ గుంటుపల్లి గురుమూర్తి ఇంట్లో అర్ధరాత్రి బీరువా పగులగొట్టి 32 గ్రాముల బంగారం, 30తులాల వెండి,1500 వందల నగదు దొంగతనం జరిగినట్లు కేసు నమోదైంది. ఈ దొంగతనంను ప్రతిష్టాత్మకంగా తీసుకుని బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రకాశం బాపట్ల ఎస్‌డిపిఓ జి.రామాంజనేయులు, సంతమాగులూరు సిఐ కె.వెంకటరావు పర్యవేక్షణలో బల్లికురవ ఎస్సై వై.నాగరాజు, సంతమాగులూరు ఎస్సై యం.పట్టాభిరామయ్య వారి సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో శుక్రవారం ఉదయం 10:30కి గొర్రెపాడు ఎక్స్ రోడ్డు వద్ద ఎస్సై నాగరాజు వారి సిబ్బంది సహాయంతో ముద్దాయిని గుర్తించి అరెస్టు చేశారు. శుక్రవారం బల్లికురవ పోలీసు స్టేషన్‌లో సంతమాగులూరు సిఐ కె.వెంకటరావు, బల్లికురవ ఎస్సై వై నాగరాజు, సంతమాగులూరు ఎస్సై ఎం పట్టాభి రామయ్య ఆద్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముద్దాయి కత్తి రవి కుమార్ తల్లిదండ్రులు చిన్నతనంలోనే చనిపోగా,18 సంవత్సరాల వయస్సు నుండి దుర్వేసనాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తూ, పోలీసులు అరెస్ట్ చేస్తే జైలుకి వెళ్తూ,మరలా బెయిల్ పై వచ్చి దొంగతనాలు చేస్తూ వున్నాడు. 2025 మార్చి నెలలో జైలు నుండి బయటకు వచ్చి వెస్ట్ గోదావరి జిల్లా పెదపాడు ఏరియాలో దొంగతనాలు చేయగా పెదపాడు పోలీస్ వారు 2025 మే నెల రెండవ వారంలో అరెస్ట్ చేయగా 01.08.2025 తేదిన బెయిల్ పై జైలు నుండి బయటకు వచ్చి 04.08.25 తేదీన నాదెండ్ల వద్ద ఇంటిలో దొంగతనం చేశాడు. 05.08.2025 తేది రాత్రి బల్లికురవ మండలం రామాంజనేయపురంలో ఇంటిలో దొంగతం చేసినాడు. 15.08.2025 తేది రాత్రి రాజానగరం ఏరియ యూనికార్న్ మోటార్ సైకిల్ దొంగతనం చేసినాడు. 17.08.2025 రాత్రి కర్నూలు ఏరియాలో ఇంటిలో దొంగతనం చేసినాడు. అతని నుంచి చోరీకి గురైన 102 గ్రాముల బంగారం, 230 తులాల వెండి, రెండు ద్విచక్ర వాహనాలు రికవరీ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వారు తెలిపారు. ఈ కేసులను చేధించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సంతమాగులూరు సిఐ కె.వెంకటరావు, బల్లికురవ ఎస్సై వై.నాగరాజు, సంతమాగులూరు ఎస్సై ఎం.పట్టాభిరామయ్యలను ఎస్‌డిపిఓ జి.రామాంజనేయులు, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించి రివార్డులు ప్రకటించారు.

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం సంతపేటలోని శివం ఫౌండేషన్ నందు ప్రకాశం జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు జనసైనికులు జనసేన పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొని వేడుకలను విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు జిల్లా జనసేన పార్టీ నాయకులు అడుసుమల్లి వెంకట్రావు, పైడి యుగంధర్, కరిముల్లా, మెట్టు సుబ్బయ్య, కొత్తపట్నం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు నున్న జానకిరామ్, మేడిశెట్టి సుబ్బారావు దలవాయి బాబు, పాపిశెట్టి సంతోష్, ఒంగోలు జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ ముత్యాల రామకృష్ణ, మోహన్, జనసేన శ్రీనివాస్, గుమ్మాల కన్నా, బద్దుల నాగరాజు, భూపతి రమేష్, షఫీ, మెగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మారంరెడ్డి సుబ్బులు దశదినకర్మలో తెదేపా నాయకులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: దర్శి, తూర్పుచౌవటపాలెం గ్రామంలో హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి సతీమణి రజిని అమ్మ కీర్తిశేషులు మారంరెడ్డి సుబ్బులు దశదినకర్మలో మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి దేవిరెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజారామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, దేవిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, సూరపు రెడ్డి రామలింగారెడ్డి, పగడాల శ్రీనివాసులు రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సమిష్టిగా కృషితో సుస్థిరాభివృద్ధిని సాధిద్దాం



కొమరోలు, మేజర్‌న్యూస్: సమిష్టిగా కృషిచేసి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా పయనిద్దామని ఎంపీపీ కామూరి అమూల్య శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా గ్రామ పంచాయతీలో అక్కడికక్కడే సుస్థిర అభివృద్ధిని సాధించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఎటువంటి లక్ష్యాలను ఏర్పరచుకోవాలి, ఆ లక్ష్యా లను సాధించడానికి ఎటువంటి చర్యలు చేపట్టాలి అనే అంశాలపై ప్రత్యేకంగా ప్రజాప్రతినిధులకు అధికారులకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేయు నిర్దేశించిందని, అందులో భాగంగానే మనం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టిగా కృషిచేసి ముందుకు నడిచినట్లైతే సుస్థిరాభివృద్ధిని సాధించడం సులభతరం అవుతుందని, కావున మనమంతా సమిష్టిగా కృషిచేసి మన గ్రామ పంచాయతీలను సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా గంగా దేవి పల్లె లాంటి ఆదర్శ గ్రామాలను తీర్చి దిద్దుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజశ్రీ, ఎంఈఓ వెంకటరత్నం, ఏఈలు వీరయ్య, కృష్ణారెడ్డి, వెటర్నరీ డాక్టర్, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మానవత ఆధ్వర్యంలో ఘనంగా శాంతి ర్యాలీ




పొదిలి, మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మానవత సేవా సంస్థ పొదిలి శాఖ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక శివాలయం నుండి పెద్ద బస్టాండ్ వరకు సాగింది. సుమారు 250 మంది విద్యార్థిని విద్యార్థులతో మానవత కమిటీ మరియు సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీలో ప్రజలలో మానవత సంస్థ ఔన్నత్యాన్ని,శాంతి సమాజం కోసం చేయాల్సిన ప్రయత్నాలను స్లోగన్స్ ద్వారా తెలిపారు.కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వెలిశెట్టి వెంకటేశ్వర్లు (శ్రావణి), చైర్మెన్ కాటూరి నారాయణ బాబు, డైరెక్టర్ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు కాకునూరి యల్లమందారెడ్డి, జిల్లా కార్యదర్శి కపురం శ్రీనివాసరెడ్డి, సోమిశెట్టి చిరంజీవి, అప్పల సత్యం, దాతలు పేర్ల వెంకట శ్రీనివాసరావు, యక్కలి శేషగిరి, జి శ్రీనివాసులు, మహిళా మణులు కిరణ్మయి, వరికూటి శిరీషా, సామి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com





## లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద సామూహిక వరలక్ష్మీవ్రతం

అద్దంకి మేజర్ న్యూస్. శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద సామూహిక వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. వివిధ రకాల వస్త్రాలు, వస్తువులతో కొండపైకి వచ్చిన ముత్తయిదువలకు ఆధ్యాత్మిక సాధకురాలు రమా సుందరి



నేతృత్వంలో హారతి ఇస్తూ స్వాగతం పలికారు. అనంతరం వేదిక వద్ద అర్చకులు భాగవతుల అరుణాచార్యులు, నరసింహాచార్యులు ఆధ్వర్యంలో వ్రతం వైభవంగా జరిగింది. పాల్గొన్న మహిళలకు ఆలయ అధికారులే అన్నిరకాల వస్తువులు సమకూర్చారు.పాలకమండలి చైర్మన్ గుంజి శ్రీనివాసరావు, పాలకమండలి సభ్యులు, కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాస్ తదితరులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసు కున్నారు. ఒంగోలుకు చెందిన దాత సీహెచ్ శ్రీనివాస్ వ్రతంలో పాల్గొన్న వారందరికీ అన్నసంతర్పణ గావించారు. అద్దంకి పట్టణంతో పాటు వివిధ గ్రామాల నుంచి 400 మంది మహిళా భక్తులు స్వచ్ఛందంగా తరలి వచ్చారు



## ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో ప్రసిద్ధి చెందిన వల్లూరమ్మ దేవస్థానం నందు చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా 2000 మంది మహిళలతో వరలక్ష్మీ వ్రతం ఘనంగా జరిగింది. వేద పండితులు శాస్త్రబద్ధంగా, వేదమంత్రాలతో వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని కన్నుల పండుగగా, ఆధ్యాత్మికంగా నిర్వహించటంతో మహిళలు భక్తి పరవశంతో పులకించిపోయారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం విశేషం. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సతీమణి నాగ సత్యలతా వరలక్ష్మి వ్రతంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వాహణాధికారి నాగ సత్యలతకు శాలువా కప్పి సన్మానించారు. వరలక్ష్మి వ్రతం కార్యక్రమమునకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కుటుంబ సభ్యులు సహకారం అందించినట్లు ఈవో రమేష్ బాబు తెలిపారు. అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు, ఉప అర్చకులు, దేవాలయ సిబ్బంది, పలువురు దేవాలయ అధికారులు పాల్గొన్నారు.



# స్త్రీ శక్తితో మహిళల్లో ఆనందం





దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం అంచనాలకు మించి సూపర్ హిట్ అయిందని పలువురు అంటున్నారు. సీఎం చంద్రబాబు స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఎక్కడికి అయినా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కల్పించారు. ఈ పథకం మహిళ కళ్ళల్లో ఆనందాన్ని నింపుతుంది. వివిధ పనుల మీద వెళ్లే మహిళలకు పనులకు వెళ్లే కూలీలకు చిరు వ్యాపారాలు చేసుకునే మహిళలకు ఈ పథకం ఎంతో ఆసరాగా నిలిచిందని పలువురు మహిళలు అంటున్నారు. స్త్రీ శక్తి మహిళలకు ఉచిత ప్రయాణం ఆర్థికంగా ఆసరాగా నిలిచిందని తమకు ఎంతో ఉపయోగపడుతుందని మహిళల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నాడు ఎన్టీఆర్ నుండి నేడు చంద్రబాబు వరకు సమాజంలో మహిళలకు గుర్తింపు ఇచ్చింది తెలుగుదేశం పార్టీని మహిళలు అంటున్నారు. రోజు వారు పనులకు వెళ్లే మహిళా కూలీలకు నెలకు 1500 నుండి 2000 రూపాయలు వరకు ఖర్చు అయ్యేదని ఈ పథకం ఏర్పాటుతో తమకు చార్జీలు ఖర్చు లేకుండా పోయిందని మహిళా కూలీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య ఎక్కువగా ఉందని ఆ శాఖ అధికారులు అంటున్నారు. స్త్రీ శక్తి పథకంతో ఉపయోగకరంగా ఉందని పలువురు మహిళలు వ్యాఖ్యానించారు.





## గొట్టిపాటి లక్ష్మిని కలిసిన టిడిపి నాయకులు

కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లిమిటెడ్‌కు అధ్యక్షులుగా కురిచేడు మండల ఆవులమంద గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పిడికిటి సీతారామయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం శుక్రవారం తలపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవిని, బాధ్యతలను అప్పగించిన దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, లలిత సాగర్‌లను తన గ్రామస్తులతో మండల టిడిపి నాయకులతో మొదటగా వారి కార్యాలయం నందు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. అనంతరం ఒంగోలు జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ అధ్యక్షులు డాక్టర్ సీతారామయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలవ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆవులమంద గ్రామ రైతులు, మండల టిడిపి నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, గొట్టిపాటి రామయ్య, నల్లమడుగు నాగేశ్వరరావు( డీలర్), గొట్టిపాటి వెంకటేశ్వర్లు, ఎఫ్ఎ పిడికిటి చిన్న సీతారామయ్య, మట్టే అల్లూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌కు 40 అర్జీలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్ కు సంతనూతలపాడు నియోజకవర్గ ప్రజల నుండి ఈ మేరకు 40 అర్జీలు వచ్చాయి. పలువురు అర్జీదారులు తమ తమ సమస్యలపై ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు వివరించారు. సంబంధిత అధికారులకు వీటిని పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్టు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ అర్జీదారులకు వివరించారు.



## భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలి

సూర్య ప్రతినిధి బాపట్ల: భూగర్భ జల మట్టం జిల్లాలో మరింత పెరిగేలా అధికారులు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. జల వనరులు, భూగర్భ జలశాఖ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో ఆయన సమావేశం నిర్వహించారు. కోస్తా జిల్లాలోనూ భూగర్భ జలమట్టం తగ్గుముఖం పట్టడం పర్యావరణానికి మంచిది కాదని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం కృష్ణానది నుంచి కాల్వలన్నింటిలో నీరు విస్తృతంగా ప్రవహిస్తున్నందున చెరువులను పూర్తిగా నింపాలన్నారు. ఏడాదిలోగా చెరువులు, పంట కాల్వల కట్టలు భలోపేతం చేయాలన్నారు. అలాగే పూడికతీత పనులు వేగంగా చేయాలన్నారు. పంట కాల్వలపై చెక్ డ్యామ్ లు నిర్మించడం ద్వారా భూగర్భ జలాలను పెంచవచ్చన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని కొండల అంచుల వద్ద ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, పంట కుంటలు విస్తృతంగా నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధులను అనుసంధానిస్తూ



అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రానైట్ క్వారీలు, మట్టి, కంకర తవ్వకాల ప్రభావంతో పర్యావరణం సమతుల్యత కోల్పోయి భూగర్భ జలాలు అడుగంటుతున్నాయన్నారు. వాటిని పెంచడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. పర్చూరు, చీరాల నియోజకవర్గంలోని మండలాలలో పంట కాల్వల మధ్యలో బోర్లు వేసి భూగర్భ జలాలు పెరగడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కృష్ణానది పరివాహక ప్రాంతమైన కొల్లూరు మండలంలోనూ భూగర్భ జలమట్టం తగ్గడంపై ఆరా తీశారు.

## 'శాకాంబరీదేవి'గా మహాలక్ష్మి దేవి



వేటపాలెం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని అణుమల్లి పేట శ్రీ మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద శ్రావణ మాసంలో ఐదవ శుక్రవారం రావడం ఈరోజు చివరి శుక్రవారం కావడంతో శ్రీ మహాలక్ష్మమ్మ తల్లిని వివిధ రకాల కూరగాయలతో, డ్రై ఫ్రూట్స్ జీడిపప్పు, బాదంపప్పు, వాల్నట్, పిస్తా, ఖర్జూరం, కిస్మిస్ తో అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, సెక్రటరీ నాగాంజనేయులు, రాజ్యలక్ష్మి, మల్లిక, కోటేశ్వరమ్మ, రాజేశ్వరి, అనంతలక్ష్మి తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.



## భైరవకోనలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో శ్రావణమాసం సందర్భంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీ కృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ళ శ్యామసుందరరాజు ఆదేశాల మేరకు శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ముందుగా దేవస్థానం ఆవరణలో త్రిముఖదుర్గాంబ, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామిలకు పంచామృత అభిషేకం పూజలుచేసి అలంకరణ చేసి కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో అర్చకుల బృందం వరలక్ష్మీదేవి అమ్మవారు కళశప్రతిష్ఠ చేసి అనంతరం దంపతులచే సామూహిక వరలక్ష్మి వ్రతపూజలు నిర్వహించి మహానైవేద్యం సమర్పించి కర్పూరహారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, సిబ్బంది, దంపతులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.



## జిల్లాలో సాధించిన పురోగతి ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయాలి: కలెక్టర్

సూర్యా ప్రతినిధి బాపట్ల: అభివృద్ధి లక్ష్యాలు, సాధించిన పురోగతిపై ఎప్పటికప్పుడు కే పి ఐ సి లో నిక్షిప్తం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం సూచించిన అంశాలలో అభివృద్ధి సాధనకు అధికారులు కృషి చేయాలన్నారు. మండలాల వారీగా సంబంధిత శాఖల అధికారులు సమీక్షలు నిర్వహించాలని సూచించారు. విపత్తుల నిర్వహణ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వైద్య ఆరోగ్య శాఖల వివరాలు సంబంధిత వెబ్ సైట్ లో నిక్షిప్తం కాకపోవడంపై ఆరా తీశారు.అటవీ శాఖ అధికారులు, డ్వామా అధికారులు సమన్వయంతో మొక్కలు నాటాలని సూచించారు. ప్రధానంగా మామిడి, సపోటా, నేరేడు, పనస, సీమచింతకాయలు, చింతకాయ, జామ, సీతా ఫలం, కొబ్బరి, ఉసిరి, తాటి, ఈత మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించాల న్నారు. సిపిఓ షాలేమ్ రాజు, డిపిఓ ప్రభాకర్ రావు, డ్వామా పిడి జయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 'మీకోసం' అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలి



### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణంగా పరిశీలించి నాణ్యతతో సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జిల్లా అధికారులు, పిజిఆర్‌ఎస్ ఆడిట్ టీమ్ అధికారులతో సమావేశమై శాఖల వారీగా పిజిఆర్‌ఎస్‌పై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్‌ఎస్‌లో అందిన అర్జీల పరిష్కారంపై అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పిజిఆర్‌ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని అన్నారు. పిజిఆర్‌ఎస్‌లో అందిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీదారులకు నిర్ణీత గడువు లోపు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అందిన అర్జీలకు సంబంధించి 47,200 ఆర్జీలను పరిష్కరించగా, 42, 487 ఆర్జీలను ఆడిట్ చేయడం జరిగిందని, అలాగే, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలకు సంబంధించి 16,834 ఆర్జీలను పరిష్కరించగా, 16,796 అర్జీలను ఆడిట్ చేయడం జరిగిందని, అలాగే రీ సర్వేకు సంబంధించి గ్రామ సభల్లో వచ్చిన అర్జీలకు సంబంధించి 8,624 ఆర్జీలను పరిష్కరించగా, 8,609 అర్జీలను ఆడిట్ చేయడం జరిగిందని పిజిఆర్‌ఎస్ నోడల్ అధికారి పివిఎస్పి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ పానకాలరావు, డిసిహెచ్‌ఎస్ డా. శ్రీనివాస నాయక్, కలెక్టరేట్ పిజిఆర్‌ఎస్ సెక్షన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీగిరికి శ్రావణ శుక్రవార శోభ

### కుంకుమార్చనలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం శ్రావణ శుక్రవార శోభతో భక్తుల రద్దీతో కళకళలాడింది. సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ వేద పండితులు పొదిలి భానుప్రకాశ శర్మ, శనగవరపు రవితేజ భక్తులచే శాస్త్రోక్తంగా వరలక్ష్మీ పూజ కుంకుమార్చన నిర్వహింప చేశారు. వరలక్ష్మీ వ్రతంతోపాటు వరలక్ష్మీ పూజ చేయడం వల్ల సిద్ధించే విశేష పుణ్య ఫలం, సమకూరే సౌభాగ్య సంపదల గురించి వారు భక్తులకు సుబోధకంగా వివరించారు. కుంకుమార్చనకు అవసరమైన పూజా సామగ్రితోపాటు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి, మహాలక్ష్మి అమ్మవారి రూపులను ఆలయ నిర్వాహకులు భక్తులకు ఉచితంగా అంద చేసారు. ఆలయ అర్చకులు శ్రీవారికి శుక్రవార విశేష అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్యనిర్వాహణ ధర్మకర్త సీవీ రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## గ్రామ ఐకానిక్ అవార్డు అందుకున్న రైతు అనంతరెడ్డి




తాళ్లూరు, మేజర్‌న్యూస్: గ్రామ్య సంవృద్ధి (గ్రామ్, సంవృద్ధి భారత్ ఇనిషియేషన్ వారు అందించిన గ్రామ ఐకానిక్ అవార్డు 2025ను మండలంలోని విఠలాపురం వాసి మారం అనంత రెడ్డి అందుకున్నారు. న్యూఢిల్లీ డిప్యూటీ స్పీకర్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన అవార్డుల ప్రధానంలో సీఎండీ చైర్మన్, ఎఎన్ఏఆర్‌ఈ గ్రామ అధ్యక్షుడు డాక్టర్ పంజాబ్ శుక్లా చేతుల మీదుగా ఐకానిక్ -25 అవార్డును అందుకున్నారు. ప్రకాశం జిల్లాలో అత్యధిక పాల ఉత్పత్తితో పాటు, దేవాలయాల నిర్మాణానికి, సాంస్కృతిక సంరక్షణ, గో సేవకు ఆయన చేసిన అసాధారణ కృషికి, అంకిత భావంకు, ప్రభాత వంతమైన సేవకు గాను ఈ గ్రామ్య ఐకానిక్ అవార్డు అందుకున్నారు. న్యూఢిల్లీలో అవార్డు అందుకున్న అనంత రెడ్డిని బంధు మిత్రులు, తోటి రైతులు అభినందనలు తెలిపారు.



## రీ సర్వే భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దావ గూడూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఈసర్వే భూములను శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ సందర్శించారు. అయితే ఈ సర్వే భూముల ఈ మండలంలో ఏడు గ్రామాలు ఎంపికైనట్లు తాసిల్దార్ మురళి తెలిపారు. అయితే శుక్రవారం నిర్వహిస్తున్న దావగూడూరు గ్రామంలో ఈ సర్వే భూములను జాయింట్ కలెక్టర్ అక్కడికి వెళ్లి డొంకలు కుంటలు ప్రభుత్వ సంబంధించిన భూములను ఈ సర్వే ప్రక్రియ ఒక చట్ట ప్రకారంగా సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడు గ్రామాలలో ప్రస్తుతం ప్రభుత్వ భూములను ఈ సర్వే ద్వారా గుర్తించడం జరుగుతుందని ప్రజలు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వీరి వెంట తాసిల్దార్ మురళి, డిప్యూటీ తాసిల్దార్ రాజలక్ష్మి, ఆర్ఐ ప్రసన్న లక్ష్మి, వీఆర్ఓ పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన శ్యామల



పొదిలి, మేజర్‌న్యూస్: విజయవాడ, గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లో శుక్రవారం రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్‌గా కే పార్వతమ్మ పదవి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా అధ్యక్షురాలు వినుకొండశ్యామల మల్లికార్జునరావు పాల్గొని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పార్వతమ్మకు బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధి కోసం గట్టి కృషి చేయాలని కోరారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన



ఒంగోలు, మేజర్‌న్యూస్ :కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నియామక ప్రక్రియలో భాగంగా, అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, డీపీఓ సిబ్బంది నిర్వహించారు. ఈ పరిశీలనకు మొత్తం 349 మంది అభ్యర్థులకు గాను 327 మంది హాజరయ్యారు. పత్రాల పరిశీలన అనంతరం, అర్హత ఉన్న అభ్యర్థులను తదుపరి నియామక దశకు ఎంపిక చేయడం జరుగుతుంది. అభ్యర్థులు తమ పత్రాలను సమర్పించడానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించామని, ఏవైనా సందేహాలు ఉంటే అక్కడికక్కడే నివృత్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఏవో పి.ఈ విజయ కుమార్, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, డీపీఓ సూపరింటెండెంట్‌లు ఎస్‌కె సంధానిబాషా, డి.శైలజ, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా కళలతోనే సమాజ మార్పు సాధ్యం

## కార్పొరేట్ కళలపై ప్రజాకళలదే విజయం

### మీడియాతో ప్రజా వాగ్గేయకారులు, కవి, రచయిత, గాయకులు గోరేటి వెంకన్న



ఒంగోలు, మేజర్‌న్యూస్: అక్షరాన్ని నిషేధిస్తే ఆగుతుందా, సరస్వతిని అడ్డుకునే దమ్ము ఉందా, ప్రజా సాహిత్యాన్ని నిషేధిస్తే ఆగుతుందా అని ప్రజా వాగ్గేయకారులు, కవి, రచయిత, గాయకులు గోరేటి వెంకన్న అన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని ఒంగోలులోని సివియన్ రీడింగ్ రూమ్ హాలులో ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళ మహోత్సవానికి గోరేటి వెంకన్న ముఖ్యఅతిథిగా శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎంసీవీ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గోరేటి వెంకన్న మాట్లాడుతూ కళలు, సాంకేతికత, పెట్టుబడి ఇది మూడు కలవకూడదన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ సిపిఐ 100సంవత్సరాల పోరాట చరిత్రను పురస్కరించుకొని ఒంగోలులో నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా గత మూడు రోజులుగా ఒంగోలులో ఒంగోలు కళా మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళారూపాలను ఆయుధంగా చేసుకొని సిపిఐ అనేక ఉద్యమాలను నిర్వహించిందన్నారు. బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డి. రాజా, తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనం నేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, సిపిఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణతో పాటుగా జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి రామకృష్ణ, పాట వెంకన్న, శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో సామూహిక కుంకుమ పూజలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రావణమాసం నాల్గవ శుక్ర వారం సందర్భంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సామూహికంగా కుంకుమ పూ జలు చీమకుర్తి పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాలలో పాలుగొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ డి రాజానికుమారి ఆలయ సిబ్బంది చక్రవర్తి అర్చకులు శేషాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



## 26న రాజ్యాంగ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యాంగాన్ని పరిరక్షించాలన్న సంకల్పంతో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కొనసాగుతుంది. ఈ యాత్రను జయప్రదం చేయాలని చీమకుర్తి మండల మాలసంఘాల జేఏసీ, మాల ఉద్యోగ సంఘాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మాలల హక్కులపై జరుగుతున్న విధ్వంసాన్ని, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను పరిరక్షణలో భాగంగా ఆగస్టు 3వ తేదీన చిత్తూరు జిల్లాలోని కుప్పం నుండి ప్రారంభమై శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్చాపురం వరకు యాత్ర కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా ఈ యాత్ర మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుళ్ళిబిల్లి అశోక బాబు, దాసరి చెన్నకేశవులు, అన్నవరపు కిషోర్ మరియు ఇతర రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో ఒంగోలు జిల్లాలో ప్రవేశిస్తున్నందున ఈ యాత్రను జయప్రదం చేయాలని చీమకుర్తి మండల మాల సంఘాల జేఏసీ నాయకులు, మాల ఉద్యోగుల సంఘం నాయకులు వేమా చిన కోటేశ్వరరావు, బండ్ల దేవిడ్, పిల్లి కోటేశ్వరరావు, బూరగ సుబ్బారావు, దాసరి అంజయ్య, దర్శి మోహన్రావు, కోయ ఎలమంద తదితరులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సామాజిక న్యాయం పేరుతో మాలలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని రాజ్యాంగానికి విరుద్ధంగా మాలల హక్కులను హరించేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో మాలల హక్కులు హరించకపోయేలా వ్యవస్థలను తయారు చేయడం ఆవేదన కలుగుతుందని, రాజ్యాంగా న్ని అందరం ఐక్యమత్యంతో పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుని పై ఉందని తెలియజేశారు. ఈనెల 26వ తేదీన ఒంగోలులో జరుగు రాజ్యాంగ పరిరక్షణ యాత్రను జిల్లావ్యాప్తంగా అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా తెలియజేసారు.

## ఆంధ్ర కేసరిలో 'వృక్షో రక్షతి రక్షితః'కు అధిక ప్రాధాన్యత




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రకేసరి యూనివర్సిటీ నందు 'స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా వృక్షో రక్షతి రక్షితః విధానం ద్వారా మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యతను కల్పించి యూనివర్సిటీ పరిసరాలను అత్యంత పచ్చదనంగా తీర్చి దిద్దుతామని ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. శుక్రవారం ఉదయం ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి, ఫైనాన్స్ అధికారి కృష్ణారావు తదితరులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి మాట్లాడుతూ మొక్కలను అధికంగా పెంచడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిస్తాయని అంతేకాకుండా యూనివర్సిటీ పరిసరాలు పచ్చదనంతో, పరిశుభ్రంగా,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, ఆక్వా కల్చర్ విభాగం సహాయక ఆచార్యుడు డాక్టర్ బి. సురేష్, డాక్టర్ అశ్వర్థ నారాయణ, గార్డెనర్ రమేష్ తోబాటు బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు, ఏ.కే. యూ కళాశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశేషాలంకరణలో శ్రీకామాక్షి అమ్మవారు

### శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం లోని అతిపురాతన చరిత్రకలిగిన మహిమాన్విత పుణ్యక్షేత్రం శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీ శ్వరస్వామి దేవస్థానంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారిని విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలను దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామి వారికి అమ్మవారికి పంచామృత అభిషేక పూజలు చేసి అనంతరం పట్టువస్త్రాలు పులమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకామాక్షి అమ్మవారికి శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని స్వామివార్లను దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురిచేసే ఉపాధ్యాయులపై క్రిమినల్ చర్యలు తీసుకోండి

**మెరుగైన విద్యతో పాటు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**



ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యార్థులకు బోధనతో పాటు పాఠశాలల్లో వారి భద్రతకు కూడా అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శుక్రవారం విద్యాశాఖ ఉన్నతాధికారులతో తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఎంతమంది విద్యార్థులకు బర్త్ సర్టిఫికెట్లు లేవో గుర్తించాలని డీఈఓ కిరణ్ కుమార్‌కు చెప్పారు. మండల స్థాయిలో తాసిల్దార్లు, ఎంఈఓలు సమన్వయంతో ఈ సమస్యను పరిష్కరించేలా చూడాలన్నారు. తరగతి గదులలో పైనుంచి పెచ్చులు ఊడి పడటం, శిథిలావస్థకు చేరటం లాంటి పరిస్థితి ఎక్కడ ఉందో గుర్తించి వాటిని బాగు చేసేందుకు అవసరమైన నిధుల అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. 'మనబడి - మన భవిష్యత్తు' పథకంలో భాగంగా అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. తల్లికి వందనం పథకంలో భాగంగా లబ్ధిదారుల ఈ- కేవైసీ, టీచర్ల బయోమెట్రిక్ హాజరు, మన జిల్లా నుంచి మైగ్రేట్ అవుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులపై చేపట్టిన వివిధ క్రమశిక్షణ చర్యల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను లైంగిక వేధింపులకు గురి చేసే ఉపాధ్యాయులపై క్రమశిక్షణ, క్రిమినల్ చర్యలు తీసుకోవడంలో వెనకాడ వద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల భద్రతలో రాజీలేదని తేల్చి చెప్పారు. ఇంటర్మీడియట్లో నమోదైన విద్యార్థులు, వారి పురగతి పైనా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సమావేశంలో ఆర్ఐఓ ఆంజనేయులు, జిల్లా డిప్యూటీ విద్యాధికారులు ఎం.శ్రీనివాసులు, చంద్ర మౌళీశ్వరరావు, సమగ్ర శిక్ష అధికారులు పాల్గొన్నారు.

## భూగర్భ జల పెంపునకు చర్యలు చేపట్టాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో భూగర్భ జల మట్టం మరింత పెరిగేలా గ్రామ స్థాయిలో వాటర్ మేనేజ్మెంట్ ప్రణాలికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా భూగర్భ, జల వనరుల శాఖ, డ్వామా, మైక్రో ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన శాఖ, ఆర్‌డబ్ల్యూ ఎస్. అధికారులతో సమావేశమై జిల్లాలో గ్రామ స్థాయిలో వాటర్ మేనేజ్మెంట్ ప్రణాలికలు రూపకల్పన పై సమీక్షించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలాలు పెరగడానికి గ్రామ స్థాయిలో వాటర్ మేనేజ్మెంట్ ప్రణాలికలు రూపొందించా లన్నారు. క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారులను, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సమన్వయం చేసుకొని 20 మీటర్ల కంటే ఎక్కువ భూగర్భ జల మట్టం ఉన్న గ్రామాల్లో 8 నుండి 20 మీటర్ల భూగర్భ జల మట్టం ఉన్న గ్రామాల్లో ఏఏ చర్యలు చేపడితే భూగర్భ జల మట్టం పెరిగే అవకాశం ఉంటుందో పరిశీలన చేసి వాటర్ మేనేజ్మెంట్ ప్రణాలికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ, ఆర్‌డబ్ల్యూ ఎస్ శాఖ ఎస్ఈలు వరలక్ష్మి, బాల శంకరరావు, డ్వామా పిడి జోసెఫ్‌కుమార్, వ్యవసాయశాఖ జెడి శ్రీనివాసరావు, ఉద్యాన శాఖ అధికారి గోపీచంద్, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఒంగోలు కళా మహోత్సవాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: కళాకారులు ప్రదర్శించిన కళా ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పేదలదే ఎర్రజెండా రా... సిపిఐ ఎర్రజెండారా, నిండు అమాస నాడు ఓ లచ్చ గుమ్మడి, కమ్యూనిజం పిలుస్తుంది కదలిరా సోదరా, ఎర్రని జండ మ్మ మా ఎర్రని జెండా అమ్మ, ఏం ప్రజా కళాకారులం ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి మేమందరం, ఓ వందేళ్ళ చరిత్ర ఎర్ర జెండా మనదేరా, గగన కాంతిలో ఎర్రగా వంటి పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. అలాగే తిరుపతి కళాకారుల పల్లె పల్లె ఎగరవే ఎర్రజెండా, యువతరం శివమెత్తితే, కర్నూలు జిల్లా కళాకారుల చెట్టు పేరు చెప్పి, పాడవోయి భారతీయుడా, అజేయం ఈ కమ్యూనిజం వంటి పాటలకు నృత్యాలు ప్రేక్షకుల చేత ఈలలు వేయించాయి. అలాగే సుబ్బన్న ఫ్లూటు వాయిద్యంపై పాడిన ఎర్రజెండా గుండెల్లోన ఒదిగిన వాళ్ళు రా పాట ప్రత్యేక ఆకర్షణగా నిలబడింది. అలాగే ప్రజా వాగ్గేయకారులు గోరేటి వెంకన్న, సోమన్నల పాటలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: స్థానిక తాసిల్దార్ కార్యాలయంకు జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం నుంచి కుల ధ్రువీకరణ పత్రాలు లేని ఉచితంగా అందించడం కోసం ఆన్లైన్ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని తాసిల్దార్ అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రక్రియ గ్రామాలలో విఆర్వోలు శ్రద్ధతో విధులు చేపట్టాలన్నారు. అంతే కాకుండా గ్రామాల్లో సచివాలయంలో వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండి రైతు సమస్యలు తలెత్తకుండా అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది సమయపాల పాటించి కార్యాలయంపై ప్రజలకు నమ్మకం కలిగించాలన్నారు. వీరితోపాటు డిప్యూటీ తాసిల్దార్ రాజలక్ష్మి, ఆర్ఐ ప్రసన్న లక్ష్మి విఆర్ఓ చైతన్య పాల్గొన్నారు.

## ఎరువుల అక్రమ రవాణాను నియంత్రించాలి

**మొదటి పేజీ తరువాయి** చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎరువుల కృత్రిమ సృష్టించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగాన్ని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని, మోతాదుకు మించి ఎరువుల వినియోగం జరగకుండా వ్యవసాయ శాఖ సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. ఎరువుల అక్రమ రవాణాను నివారించుటకు అంతర జిల్లా, అంతర రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ సీజన్‌కు అవసరమైన ఎరువులు, డిఏపి నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరతా లేదని, ఈ విషయాన్నీ గ్రామ స్థాయిలోని వ్యవసాయాధికారులు రైతులకు తెలియజేస్తున్నారని మంత్రికి వివరించారు. జిల్లాలో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని, అంతేకాక ఎవరైనా డీలర్లు ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ చేసినా, అధిక ధరలకు అమ్మినా వారిపై కేసులు నమోదు చేస్తున్నామని జిల్లా కలెక్టర్, మంత్రికి తెలియజేసారు.

## నేడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో జరిగే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. దర్శి పట్టణం, కొత్తరెడ్డి పాలెంలో శనివారం ఉదయం 7.30 స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొంటారు. నియోజక వర్గంలోని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, మహిళలు, టిడిపి - జనసేన - బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు కోరారు.

# ఘనంగా సెయింట్ ఆన్స్‌లో ఫ్రూట్స్ డే




చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం కిండర్ గార్డెన్ చిన్నారులతో ప్రత్యేకంగా ఫ్రూట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆపిల్, అరటి, మామిడి, జామ, ద్రాక్షతో పాటు విభిన్న రకాల పండ్ల ఫ్లకార్డులతో, డ్రాయింగ్‌లతో, పెయింటింగ్‌లను ప్రదర్శించారు. పండ్లు తినడం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలను ఉపాధ్యాయులు వివరిస్తూ ప్రకృతి ప్రసాదించిన పండ్లు పిల్లల శారీరక, మానసిక వికాసానికి మేలుచేస్తాయి అని అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ జీనా జెవిఆర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందుతుందని పండ్లు తినే అలవాటు ఆరోగ్యావంతం అన్నారు. జంక్ ఫుడ్ నివారణపై కూడా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫాస్ట్ ఫుడ్, ప్యాకేజ్డ్ ఫుడ్, చిప్స్, సాఫ్ట్ డ్రింక్స్ వంటివి ఎక్కువగా తీసుకోవడం వలన కలిగే అనారోగ్య సమస్యలను వివరించారు. శరీర బరువు పెరుగుదల, జీర్ణ సమస్యలు, దంత సమస్యలు వంటి సమస్యలు పిల్లల్లో చిన్న వయసులోనే వస్తాయని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ఆహారపు అలవాట్లపై శ్రద్ధ చూపాలని, వారిని సహజ ఆహారం వైపు మళ్లించాలని సూచించారు. విద్యార్థులు కూడా పండ్లతో చేసిన ఆకర్షణీయమైన అలంకరణలు, పోస్టర్లు ప్రదర్శించారు. కొంతమంది చిన్నారులు పండ్ల ప్రయోజనాలపై ప్రత్యేకంగా రైమ్స్ పాడి అందరి దృష్టిని ఆకర్షించారు. కార్యక్రమంలో స్కూల్ అధ్యాపక సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 27వ తారీఖున వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుని మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్సై బ్రహ్మనాయుడు తెలిపారు. వినాయక ఉత్సవాలకు అనుమతుల కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రత్యేకంగా స్త్రుఖఅవంప్త్ర బ్ఖిజ.అవ్ అనే వెబ్సైట్ ప్రారంభించినట్లు తెలిపారు. మండపాల నిర్వాహకులు ఈవెబ్సైట్,ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్‌లో అనుమతులు పొందవచ్చు. అనుమతులు పొందటానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు ఈ సందర్భంగా ప్రజలందరూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే వారు ముందుగా పోలీస్ శాఖ, గ్రామ రెవిన్యూ, విద్యుత్ శాఖ వారిఅనుమతి తీసుకోవాలి, మండపాలలో శబ్ద యంత్రాలను (డీజే, సౌండ్ సిస్టమ్) రాత్రి 10 గంటల తరువాత వినియోగించరాదు, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా మండపాల ఏర్పాటు చేయాలి. 4. మద్యం సేవించి పండుగల్లో పాల్గొనరాదు, అశాంతి కలిగించేనినాదాలు, పాటలు, ప్రవర్తన పూర్తిగా నిషేధం, నిమజ్జనం సమయంలో క్రమశిక్షణ పాటించాలన్నారు.




## స్వయంకృషితో ఎదిగిన మెగాస్టార్

దర్శి, మేజర్‌న్యూస్: తొలి అడుగుతోనే తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకుని అంచలంచెలుగా ఎదిగి కోట్లాది మంది అభిమానుల కలల మెగాస్టార్‌గా నిలిచిన పద్మ విభూషణ్ కొణిదల చిరంజీవికి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దర్శి పట్టణంలోని గొట్టిపాటి లక్ష్మీ నివాసంలో శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన యువ నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, చిరంజీవి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిరంజీవికికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి నియోజకవర్గ బిజెపి ఇంచార్జి మాదపాకుల శ్రీనివాసరావు, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, నియోజకవవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.



## భూమిలో సేంద్రియ కర్బనం పెంపొందించుకోవాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: భూమిలో సేంద్రీయ కర్బనం పెంపొందించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి సూచించారు. ధర్మవరం రైతు సేవా కేంద్రం వద్ద ఆత్మ ప్రకాశం జిల్లా వారి సౌజన్యం తో భూసారాన్ని పెంపొందించుటకు తీసుకోవసిన చర్యలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని సూచించారు. భూసార పరీక్షలలో మండలంలోని భూములలో సేంద్రీయ కర్బనం చాలా తక్కువ ఉందని భూమిలో సేంద్రీయ కర్బనం పెంపొందించడానికి పచ్చిరొట్ట పంటలు సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ పాలడుగు శేషారావు, అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ కోట రామిరెడ్డి, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ అశోక్, గ్రామ సర్పంచ్ చావల కళ్యాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు శేషయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు , గూడాల పెద్దిరెడ్డి,చాగంటి సుధీర్ పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆధునిక వైద్యసేవలు



రేపల్లె మేజర్ న్యూస్‌బీ గ్రామీణ ప్రాంత చిన్నారులకు మెరుగైన ఆధునిక వైద్య సేవలు అందించేందుకు పట్టణంలో స్టార్ కిడ్స్ చిన్నపిల్లల వైద్యశాలను ఏర్పాటు చేయటం అభినందనీయమని మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. డాక్టర్ తాహెర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టార్ కిడ్స్ చిన్నపిల్లల హాస్పిటల్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన హాస్పిటల్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. హాస్పిటల్ వైద్యులు డాక్టర్ తాహెర్ అహమ్మద్ మాట్లాడుతూ హైదరాబాద్ అపోలో హాస్పటల్ నందు గత 20 సంవత్సరాలుగా చిన్న పిల్లల వైద్య నిపుణులుగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. ఆధునిక ల్యాబ్ సౌకర్యంతో పాటు ఎన్ఐసియు, వ్యాక్సినేషన్, నేబలైజేషన్, ఫోటో థెరపీ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. చిన్నారుల వైద్య అవసరాలకు 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, డాక్టర్ చైతన్య, డాక్టర్ సుబ్బారావు, కోడే గౌరీ శంకర్, కాటూరి శివ, టిడిపి నాయకులు పాల్గొని అభినందించారు.

## అందరికీ స్ఫూర్తి ప్రదాత మెగాస్టార్ చిరంజీవి





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి యువత మెగాస్టార్ చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాల్లో ముందుండాలని జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రేపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ మత్తి భాస్కరరావు కోరారు శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి 70 వ జన్మదినోత్సవం సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ మత్తి అనురాధ భాస్కర్ రావు రేపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము రేపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు పూషడపు నాని యొక్క సారథ్యం లో రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న రోగుల కుకు ఫ్రూట్స్ , రొట్టెలు పంపిణీ చేశారు. తరు వాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో, వచ్చిన అతిథులు , అభిమానుల సమక్షంలోకేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర రావు మాట్లాడుతూ మెగాస్టార్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతోమందికి జీవనాన్ని అందిస్తున్నాయని ఆయన స్థాపించిన చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ఐ బ్యాంక్ వంటి వాటి ద్వారా ఎందరో ప్రాణాలు రక్షిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి గుంటూ రు జిల్లా సంయుక్త కార్యదర్శి చందోలు ప్రసాద్ , నగరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గోప రాజు ఉదయకృష్ణ , చెరుకుపల్లి మండల అధ్యక్షు లు దూళ్ళ సురేష్ , రేపల్లె రూరల్ మం డల అధ్యక్షులు రేపల్లె జానకయ్య, బత్తుల మల్లి, పేరంశెట్టి వాసు, గమిడి మురళి, పేటేరు వీరా, లోయ బాబు ఇతర బిజెపి, టిడిపి , జనసేన నా య కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## సెల్‌ఫోన్లను అప్పగించిన ఎస్సై

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల కేంద్రానికి చెందిన వ్యక్తిలు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ శుక్రవారం బాధితులకు అందజేసినట్లు ఎస్సై ఎల్.సంపత్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల చెందిన ఇద్దరు వ్యక్తులు కొన్ని రోజుల క్రితం వారి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారి మొబైల్ ఫోన్‌ను గుర్తించి దాన్ని స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. ఈ విషయమై ఎస్ఐ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ పర్యవేక్షణలో పుల్లలచెరువు మండలంలో సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితుల సెల్ ఫోన్‌లను ఆధునిక సాంకేతికతను ఉపయోగించి సెల్ ఫోన్‌లు గుర్తించి, తీసుకు వచ్చి పోగొట్టుకున్న బాధితులకి అప్పగించడమైదని పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపారు. మొబైల్ ఫోన్లను ఎస్సై చేతుల మీదుగా తీసుకోవడంతో వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.



## చిరంజీవి పుట్టినరోజు పండగ లాంటిది

కనిగిరి, మేజర్‌న్యూస్: పద్మావిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు తన అభిమానులకు సంక్రాంతి పండుగ లాంటిదని కనిగిరి నియోజకవర్గ చిరంజీవి అభిమానుల సంఘం అధ్యక్షుడు షేక్ మస్తాన్ బాషా తెలిపారు. శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా బాషా ఆధ్వర్యంలో స్థానిక గార్లపేట రోడ్డులో ఉన్న వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాషా మాట్లాడుతూ ప్రతి ఏటా చిరంజీవి పుట్టినరోజున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన సేవ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా చిరంజీవి పుట్టినరోజును అభిమానులు పెద్ద పండుగలాగా చేసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి దొరస్వామి నాయుడు, కనిగిరి జనసేన మండలపార్టీ అధ్యక్షులు ఇండ్ల రమేష్, మెగాస్టార్ అభిమానులు ఖాదర్, రంగారావు, ఖాజా, ప్రవీణ్, అక్బర్, వంశి, ఇమ్రాన్ పాల్గొన్నారు.



## వైభవంగా ప్రత్యేక కుంకుమార్చన పూజలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని త్రిపురాంతకంలో స్వయంభుగా వెలసిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి శ్రావణమాసంలో చివరి శుక్రవారం రోజు కావడంతో భక్తులు రాష్ట్రంలోని నలుమూలల నుండి ఈ క్షేత్రానికి ఒకరోజు ముందుగా వచ్చి ఉపవాసాలతో భక్తి శ్రద్ధలతో పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఇచ్చిన భక్తులు అమ్మవారికిపసుపు కుంకుమ గాజులు, పూలదండలు పట్టుచీరలు సమర్పించుకొని అమ్మవారి శ్రీ చక్రం వద్ద ప్రత్యేక కుంకుమార్చనలు వేద పండితులైన ఆలయ ప్రధాన అర్చకుల మంత్రోచ్ఛారణలతో పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. దర్శించుకున్న వారికి ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు అంతేకాకుండా ఇలాంటి ముఖ్యమైన రోజుల్లో దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సూపరిండెంట్ రంగరాజులు దేవస్థానం సిబ్బందితో వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సహకారం అందించారు వీరితోపాటు ప్రత్యేకంగా అమ్మవారి సేవలో పాల్గొనేందుకు స్వచ్ఛందంగా మహిళలు వచ్చి కొందరు భక్తులు అమ్మవారికి పూజలు చేసి పసుపు కుంకుమలు గాజులు అమ్మవారిని దర్శించ వచ్చినమహిళలకు ప్రత్యేకంగా ప్రసాదాలతో పాటు పసుపుకుంకుమలు గాజులు అందజేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## వైసిపి విషప్రచారాలు నమ్మవద్దు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: అర్హులైన ఏ ఒక్కరికి పెన్షన్లు రద్దు కావని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికెట్లతో దివ్యాంగులు కాని వారు కూడా సర్టిఫికెట్లు పొందిన దందా వెలికి తీసేందుకే ఈ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ అని వివరించారు. నిజమైన దివ్యాంగులకు ఎవరికైనా పెన్షన్ తొలగిస్తారన్న ఆందోళన అవసరం లేదని దర్శి నియోజకవర్గంలో అలా ఎక్కడైనా జరిగితే తనను సంప్రదించాలని తెలిపారు. వైసిపి సోషల్ మీడియా దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తారన్న దుష్ప్రచారాలను నమ్మవద్దని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దివ్యాంగుల పెన్షన్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకంపై సమీక్ష నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. పూర్తిగా ఆరోగ్యవంతులుగా ఉండి ఎలాంటి వైకల్యం లేకుండా అక్రమంగా సర్టిఫికెట్లు పొంది పెన్షన్లు పొందుతున్న వారికి మాత్రమే ఇది ఇబ్బందికరమని తెలిపారు. అనర్హులైన పెన్షన్లను ధ్రువీకరించేందుకు మాత్రమే వైద్య బృందాలను నియమించడం జరిగిందన్నారు. నకిలీ పెన్షన్లు మాత్రమే తొలగిస్తారని అర్హులైన ఏ ఒక్కరి పెన్షన్ రద్దు కాదని భరోసా ఇచ్చారు. అర్హులైన పెన్షన్ దారుల పెన్షన్లు యధావిధిగా కొనసాగుతాయని దివ్యాంగులు ఎవరు ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అలాగే తాత్కాలిక సర్టిఫికెట్ల ద్వారా దివ్యాంగుల పెన్షన్లు హెల్త్ పెన్షన్లు పొందే వారికి కూడా ఎప్పటిలాగానే నెలల పెన్షన్లు అందుతాయని ఆమె తెలిపారు. వారికి ఇచ్చిన నోటీసులు కూడా వెనక్కి తీసుకోవాలని కూడా మన ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని ఆమె వివరించారు. దివ్యాంగుల సర్టిఫికేషన్ పేరుతో ఎవరైనా దళారులు డబ్బులు డిమాండ్ చేస్తే తనకు తెలియజేయాలని కోరారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.





## మాజీ మంత్రి శిద్దా నివాసంలో వైభవంగా వరలక్ష్మి వ్రత వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా ఒంగోలులోని నివాసంలో రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మా వతి, ఆధ్వర్యంలో శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలు వైభవంగా నిర్వహించారు. వరలక్ష్మి వ్రతం పురస్క రించుకొని లక్ష్మీదేవిని శ్రీ వరలక్ష్మి దేవిగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. శిద్దా లక్ష్మి పద్మా వతి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని బంగారు, ఆభర ణాల అలంకారంలో సాక్ష్యాత్తూ వరాలిచ్చే వరలక్ష్మి మాతగా భక్తులకు దర్శనం భాగ్యం కలిగించారు. వేదపండితులు నేలబోట్ల రామకృష్ణ శాస్త్రి ఆధ్వ ర్యంలో శిద్దా రాఘవరావు లక్ష్మీ పద్మావతి దంప తులు, శిద్దా సుధీర్‌కుమార్ దంపతులు, మన్యం సునీత, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీమతి పద్మావతి అమ్మవారికి పసుపు కుంకుమ, స్వర్ణ ఆభరణాలు, పట్టుచీర, కలువ పుష్పాలు, కదంబ పుష్పాలు, సమర్పించారు. శ్రీ వరలక్ష్మి వ్రత వేడు కలకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి దర్శనం చేసుకున్నారు. లక్ష్మీపద్మావతి ఆధ్వర్యంలో భక్తులు ఆలపించిన అమ్మవారి భక్తి పాటలతో శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలు ఆధ్యాత్మిక శోభ సంత రించుకుంది. అనంతరం శ్రీ వరలక్ష్మి వ్రతానికి విచ్చేసిన ముత్తైదువులకు శిద్దా లక్ష్మీ పద్మావతి వారి కోడలు శ్రీమతి శిద్దా శృతి, కుమార్తె మన్యం సునీత, మనవరాలు శిద్దా ఆరాధ్య స్వయంగా అమ్మవారి తీర్థప్రసాదాలు, పసుపు కుంకుమలు ముత్తైదువులకు అందచేసారు. వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులకు,మన్యం సునీతలకు వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సతీమణి దామచర్ల నాగ సత్యలత, శిద్దా కుటుంబ సభ్యులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఒంగోలు, చీమకుర్తి, దర్శికి చెందిన వాసవి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సజావుగా స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్నాం





**మొదటి పేజీ తరువాయి** నెలకు రూ.1500 రూపాయలు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా అవు తుందన్నారు. ఆర్టీసి ప్రయాణంలో స్త్రీ పురుషుల నిష్పత్తి గతంలో 40-60గా ఉండేదని ఉచిత ప్రయాణంతో 65-35గా మారిందన్నారు. దీనివల్ల ఆర్టీసికి ఆదాయం తగ్గినప్పటికి మహిళా ప్రయాణి కుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం ఆర్థికభారం ఎంతైనా భరిస్తుందని చెప్పారు. నిర్వాహణ భారం మాత్రమే తాము భరిస్తున్నామన్నామని మహిళా ప్రయాణికులకు త్వరలో స్మార్ట్ కార్డులు ఇవ్వటం జరుగుతుంద న్నారు. ఈకార్డులు ఇస్తే ఆధార్ కార్డు తో అవసరం లేదన్నారు. తిరుమల వంటి కొండ ప్రాంతాలలో బస్సు సర్వీస్లు ఓవర్లోడింగ్ లేకుండా ప్రయాణానికి అవకాశం కల్పిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న బస్సులను మరమ్మతులు చేసి పూర్తిగా ఉచిత ప్రయా ణానికి ఉపయోగిస్తున్నామన్నారు. త్వరలో 1056 ఎలక్ట్రికల్ బస్సులు రానున్నాయని చెప్పారు. ఎండి నుంచి కింది స్థాయి అధికారి, కండక్టర్, డ్రైవర్ వరకు సమిష్టిగా కృషి చేసి పథకాన్ని సజావుగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి బస్సుస్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, పరిశుభ్రత, ప్రయాణి కులు కూర్చొనేందుకు సీట్లు, ఫ్యాన్లు విస్తృతం చేయాలని చెప్పామన్నారు. దీనిపై ముఖ్యమంత్రి నిరంతరం సమీక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్ర మంలో బాపట్ల జిల్లా డిపిటివో డి.సాంబ్రాజ్యం. ఈడి నాగేంద్రప్రసాద్. ఇన్చార్జి డిఎమ్ జె.శ్యామల, ఆర్టీసి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొ న్నారు. అనంతరం గ్యారేజిని పరిశీలించి కార్మికులతో సమావేశమయ్యారు.



## జిల్లాలో సమృద్ధిగా ఎరువులు పురుగు మందులు నిల్వ: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ఎరువులు, పురుగు మందులు బాపట్ల జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ కలిసి అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. కృత్రిమ కొరత లేకుండా చూడాలని, అక్రమ నిల్వలు, అక్రమ విక్రయాలు అరికట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లా నుంచి కలెక్టర్ వెంకట మురళి హాజరయ్యారు. తదుపరి జిల్లాలోని అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.రుతుపవనాలు ముందుగా రావడం, విస్తారంగా వర్షాలు కురిసి కృష్ణా నది వరద ప్రభావంతో పంటల సాగు విస్తీర్ణం పెరిగిందని మంత్రి, సిఎస్‌లకు కలెక్టర్ వెంకట మురళి వివరించారు. జిల్లాలో 76 వేల హెక్టార్లలో పంటల సాగు ప్రారంభమైందన్నారు. ప్రతి ఏటా ఆగస్టులో చేపట్టే పంటల సాగు కంటే అదనంగా 22 వేల 898 హెక్టార్లలో పంటలు వేశారని తెలిపారు. మెట్ట ప్రాంతాల్లో సైతం పంటల సాగు మొదలయ్యిందని వివరించారు. 577 మెట్రిక్ టన్నుల ఎరువులు, పురుగు మందులు ఉన్నాయని ఆర్ఎస్కే లలో ఉంచామన్నారు. ఐఎఫ్ఎంఎస్‌లో నమోదు చేయకపోయినప్పటికీ రైతుల అవసరార్థం ముందుగానే విత్తనాలు, ఎరువులను రైతులకు పంపిణీ చేశామన్నారు. క్షేత్ర స్థాయిలోనూ పరిశీలన చేశామన్నారు. ప్రైవేట్ దుకాణాలలోనూ సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. రైతులకు యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టించడానికి వ్యాపారుల ప్రయత్నిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైనన్ని ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అన్ని గ్రామాలలో సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. తాహసిల్దార్, మండల వ్యవసాయ శాఖ అధికారి, సబ్ ఇన్స్పెక్టర్ లను కమిటీగా నియమిస్తున్నట్లు చెప్పారు. ఈ కమిటీ గ్రామాలలో పర్యటిస్తుందన్నారు. అక్రమ నిల్వలు, అక్రమ వ్యాపారాలపై పరిశీలన చేస్తుందని తెలిపారు. ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రూటు మార్చిన కలెక్టరమ్మ

ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు. వైద్యశాఖలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులతో శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఒంగోలు, మార్కాపురం జిజిహెచ్, మాతాశిశు ఆసుపత్రితో పాటు జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోని మౌలిక సదుపాయాలు, అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది - ఖాళీలు, వైద్య సంబంధ భవన నిర్మాణాలపై కలెక్టర్ సమీక్షించారు. డెలివరీ, సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాల కేసుల నమోదు తదితర వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఆయా కేసుల చికిత్సకు అవసరమైన మందులను పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉంచడంతో పాటు ప్రైవేటు ఆసుపత్రులలో వైరల్ జ్వరాల కేసులు నమోదు అయితే ఆ వివరాలను ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి కచ్చితంగా తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. వైరల్ జ్వరాలను గుర్తించడంలో క్షేత్రస్థాయిలో ఆశాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గాడిలో పడుతున్నాయని, సెకండరీ లెవెల్ ఆస్పత్రులలో నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీ పరిధిలోని ఆసుపత్రులపై దృష్టి సారిస్తున్నారా... లేదా.. హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీలను నియమించరా.. కనీసం సమీక్షా సమావేశానికి వచ్చేటప్పుడు కూడా నివేదికలు సమగ్రంగా తయారు చేసుకుని రారా... అని డిసిహెచ్ఎస్ శ్రీనివాసనాయక్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిని గత నెలలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రితో కలిసి తాను తనిఖీ చేసినప్పుడు చర్చకు వచ్చిన సమస్యల పరిష్కారానికి మీరేమి చర్యలు తీసుకున్నారు.. నాకు రిపోర్టు పంపించాలని చెప్పాను కదా.. ఎందుకు పంపించలేదు.. మీ స్థాయిలో మీరు చేయరు.. నేను చెప్పిన పనిచేయరా.. అని మార్కాపురం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ రామచంద్రరావును కలెక్టర్ ప్రశ్నించారు. కీలకమైన శాఖలోని ఉన్నతాధికారుల్లో ఇంత నిర్లక్ష్య ధోరణి ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా విభాగాల ఉన్నతాధికారులు అందరూ తమ పరిధిలోని ఆసుపత్రులపై మరింతగా దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య సేవలపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరిస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. రోగులతో ప్రవర్తించే తీరుపై ఆసుపత్రిలోని వైద్యులకు, సిబ్బంది అందరికీ అవగాహన కల్పించాలని అధికారులకు చెప్పారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తేలికగా తీసుకోవద్దని, క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఒంగోలు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ మాణిక్యరావు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల సూపరింటెండెంట్లు, ఏపీఎంఎస్ ఐడిసి అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# సఖి వన్‌స్టాప్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాధిత మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించే సేవలు సద్వినియోగం చేసుకుని న్యాయపరమైన, చట్ట పరమైన సేవలు, కౌన్సిలింగ్, వైద్యం వంటి సేవలను పొందవచ్చునని జిల్లా ఎస్పీ తుషార్ డూడి బాపట్ల జిల్లా ప్రజలకు తెలిపారు. శుక్రవారం బాపట్ల పట్టణంలోని ఉప్పరపాలెం గేటు సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధుల గురించి, బాధిత మహిళలకు అందిస్తున్న సదుపాయాలు గురించి ఆరా తీశారు. మహిళలకు మెరుగైన సేవలు అందించేందుకు, సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు అందించే సేవల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాధారణ పరిశీలనలో భాగంగా బాపట్ల పట్టణంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించడం జరిగిందన్నారు. సిబ్బందితో మాట్లాడి వారి వారి సమస్యల గురించి, మహిళలకు కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత బాలికలు మహిళలకు వైద్య సేవలు, పోలీస్ సేవలు, కౌన్సిలింగ్ , న్యాయ సేవలు, తాత్కాలిక సేవలు అందుబాటు లో ఉన్నాయన్నారు. బాలికలకు/మహిళలకు ఏదైనా సమస్య ఉంటే తక్షణ సహాయంగా ఈ సఖి వన్ స్టాప్ సెంటర్ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఇక్కడ సిబ్బంది తాత్కాలిక ఆవాసం ఏర్పాటు చేసి కావాల్సిన కౌన్సిలింగ్ ఇప్పించి సంబంధిత డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తారన్నారు. ఎస్బిఐ నారాయణ, మహిళ పిఎస్ సిఐ శ్రీనివాసరావు, బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

రేపల్లె, మేజర్‌న్యూస్: యువతకు మెగాస్టార్ చిరంజీవి జీవితం స్ఫూర్తిదాయకమని కైతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ వడ్డీ లక్ష్మాజీ,రేపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ లీగల్ అడ్వైజరీ సభ్యుడు ఆళ్ళ సూరిబాబు, మాజీ సర్పంచ్ వడ్డీ శ్రీనివాసరావు లు అన్నారు.శుక్రవారం ప్రముఖ చలనచిత్ర నటుడు పద్మ విభూషణ్ అవార్డ్ గ్రహీత మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను రేపల్లె రూరల్ మండలం వడ్డీ వారి పాలెం గ్రామంలో తులసి డిజిటల్ స్టూడియో అధినేత పాలంకి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ వడ్డీ లక్ష్మేజీ , మాజీ సర్పంచ్ వడ్డీ శ్రీనివాసరావు, రేపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ లీగల్ అడ్వైజరీ సభ్యుడు ఆళ్ళ సూరిబాబులు సంయుక్తంగా కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చలనచిత్ర రంగంలో రారాజుగా వెలుగొందటమే కాకుండా రాజకీయంగా కూడా రాణిస్తూ సేవా కార్యక్రమాలలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న మెగాస్టార్ చిరంజీవి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంచారు. సినీ రంగంలో అంచలంచలుగా ఎదిగిన వ్యక్తి మెగాస్టార్ అన్నారు. రక్తదానం నేత్రదానం కార్యక్రమాల ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలిపిన ప్రాణదాత స్ఫూర్తి ప్రదాత మెగాస్టార్ అని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో న్యాయవాది గుడిపల్లి రవి కుమార్, మాజీ ఆర్మీ ఉద్యోగి పద్యాల కుటుంబరావు, తుమ్మల గోపి, పార్టీ కార్యకర్తలు, మెగాస్టార్ అభిమానులు పాల్గొన్నారు.



## 150 మంది విద్యార్థులకు ఐడి కార్డులు

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మార్కొండా పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 150 మంది విద్యార్థులకు ఐడి కార్డులు ఏర్పాటు చేశారు. గణిత ఉపాధ్యాయుడు అట్లా వెంకటేశ్వర్లు స్వచ్ఛందంగా రూ.7 వేల ఆర్థిక సహకారం అందించి ఈ కార్డులను సమకూర్చడం విశేషం. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసులు విద్యార్థులకు ఐడి కార్డులను అందజేశారు. విద్యార్థుల అభ్యాసోన్నతికి ఎల్లప్పుడూ ముందుండే చావా శ్రీనివాసులు ఈ సందర్భంగా విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.భాస్కరరెడ్డి, అట్లా వెంకటేశ్వర్లు, ఎస్.చైతన్య, వి.రమేష్ బాబు, ఎం.విజయ, డి.శ్రీలక్ష్మి, వి.జానకి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: ఎస్ఐ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో వినాయకచవితి సందర్భంగా గణేష్ విగ్రహాల ఏర్పాటుకు పోలీసు, రెవెన్యూ అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడు తూ వినాయక విగ్రహ మండపాలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకో వాలని అదేవిధంగా వినాయక మండపాల విగ్రహాల ఉత్సవ కమిటీ సభ్యులు తమ పేర్లను ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకుని పోలీసువారికి ఇవ్వాలని వినాయకచవితి పండు గను ప్రశాంతంగా వివాదాలకు తావులేకుండా జరుపుకోవాలని ఉత్సవాల నిమజ్జనం వరకు పూర్తిభాధ్యత విగ్రహాల ఉత్సవ కమిటీదని యస్ఐ వెంకటేశ్వరనాయక్ ప్రకటనలో తెలిపారు.

## స్త్రీ యోగా శిక్షకులు కావాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం బుద్దాం గ్రామాలలోని యునాని వైద్యశాలలో డాక్టర్ ఎస్ రోషన్ జహనా అరా పత్రికా ప్రకటన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తమ వైద్యశాలలో స్త్రీ యోగ శిక్షకుల అభ్యర్థుల నియామకానికి అర్హత ఉన్న ఆసక్తిగల మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తు కోరుతున్నామని తెలియజే శారు. యోగాలో పీజీ డిప్లమా లేదా డిగ్రీ చేసి అనుభవం, ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు స్త్రీ యోగా శిక్షకులుగా దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలిపారు. అర్హత పొందిన వారు ఒక నెల యందు 20 గంటలు రోజుకొక గంట చొప్పున శిక్షణా తరగతులు ప్రభుత్వ యునాని వైద్యశాల బుద్దాం నందు నిర్వహించవలసిందని తెలియజేశారు. దీనికి ఒక గంటకు రూ. 250/- రూ. చొప్పున గౌరవ వేతనం ఇస్తారని తెలియజేశారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ యోగ సర్టిఫికెట్స్‌తో సెప్టెంబర్ 8 వ తేదీన ఆయుష్ ఆరోగ్య మందిరం ప్రభుత్వ యునాని వైద్యశాల బుద్దాం నందు హాజరు కావలసిందిగా కోరుచున్నామని తెలియజేశారు

## మైక్ సెట్ నిర్వహణకులకు న్యాయం చేయండి



రేపల్లె , మేజర్‌న్యూస్: రేపల్లె నియోజకవర్గం పరిధిలో ఉన్న మైక్ సెట్ నిర్వాహకులు,వర్కర్స్ ఉపాధిని దెబ్బ తీసే విధంగా మచిలీపట్నం పరిధిలోకి రేపల్లె మైక్ సెట్స్ రాకూడదు అంటూ మచిలీపట్నం పోలీసులు ఆంక్షలు విధించటం వల్ల ఉపాధి కోల్పోతున్నాము అంటు రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కార్యాలయంలో ఆయన సోదరుడు అనగాని శివప్రసాద్ కి గణేష్ మైక్ సెట్ లైటింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియూగా వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా గణేష్ మైక్ సెట్ లైటింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ ఇప్పుడు రాష్ట్రంలో మొదటి సారి మచిలీపట్నం పోలీసులు రేపల్లె మైక్ సెట్స్ రాకోడదు అనే ఆంక్షలు వల్ల వినాయకచవితికి ఇప్పటికే అడ్వాన్స్ లు తీసుకొని ఒక మైక్ సెట్ వల్ల కనీసం 5గురుకు తగ్గకుండా ఉపాధి ఉంటుంది అని ఆశపడాము, ఏర్పాట్లు చేసుకున్నాము,ప్రతి ఏడాది సంవత్సరం మొత్తం మైక్ సెట్ లు ఖాళీగా ఉన్నప్పటికీ ఒక వినాయక చవితి పండుగ వల్ల ఏడాదికి సంబంధించి షాప్స్ అద్దెలు,పిల్లలు చదువులు, సంవత్సరం మొత్తం చేసినా అప్పులు తిరిగి చెల్లించేలాగ ఉపాధి ఉంటుంది ఇలాంటి ఆంక్షలు రాష్ట్రంలో ఎక్కడ లేవు ఇప్పుడు ఈ ఆంక్షలు వల్ల ఆర్థికంగా నష్టపోతు అప్పులు ఉభిలోకి వెళ్ళిపోతాము, చాలా మంది మైక్ సెట్స్, లైటింగ్ సంబంధం చినా వర్కర్స్ నష్ట పోతారూ, కావున రేపల్లె నియోజకవర్గం పరిధిలో మైక్ సెట్,లైటింగ్ వర్కర్స్ అందరి ఉపాధి దెబ్బ తీసేవిధంగా ఉండకుండా ఉండేలాగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమం లో గణేష్ మైక్ సెట్, లైటింగ్ వర్కర్స్ యూనియన్ రేపల్లె నాయకులు కే రవి కుమార్, ఎం మరియదాసు,చిల్లి రమేష్,ఎస్కె నబీషా,జి. హనుమంత రావు,రవి,ఎస్కె.బాషా, సిహెచ్. చంటి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## యు.టీ.ఎఫ్ సభ్యత నమోదు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దోర్నాల మండల శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించేటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం, శుక్రవారం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా శుక్రవారం పెద్దబొమ్మలాపురం, రామ చంద్ర కోట కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలతో పాటు ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల చిం తల, మర్రిపాలెం, రిజర్వుడు ఫారెస్ట్ పాఠశా లను సందర్శించడం జరిగింది అదేవిధంగా ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదుతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి తగు పరిష్కారాలు చూపిస్తామని చెప్పడం జరిగింది. నిరంతరం ఉపాధ్యాయ సమస్యల కృషికి పాటుపడేటువంటి సంఘం యు.టి..ఎఫ్ అని మండల శాఖ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మందగిరి వర్ధన్ బాలకృష్ణ నాయక్, బాషా, ఏడుకొండలు వీర భద్రారెడ్డి, సీనియర్ నాయకులు కాశిరెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది.

## సిపిఐ రాష్ట్ర మహాసభలకు తరలిరండి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: 100 సంవత్సరాల చరిత్రగల పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ అని సీపీఐ మండల కార్యదర్శి జివి గురునాథం శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగరంలో జరుగు సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి ప్రతి కుటుంబం నుండి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపు నిచ్చారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భవించిన అప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలలో పాల్గొనడం జరిగిందన్నారు. తెలంగాణా సాయుధ పోరాటంలో అనేకమంది కమ్యూనిస్టులు ప్రాణాలు వదిలారన్నారు. అనేకమంది పేద ప్రజలకు భూములు పంపిణీ చేయడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకం అన్నారు. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో పేదలకు భూమి హక్కు కలిపించేలా ఉద్యమిం చిన పార్టీకి కమ్యూనిస్ట్ పార్టీకి అన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధనలో సీపీఐ పార్టీ ఎనలేని కృషి చేసి oదన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధనకు పాదయాత్రలు, పోస్ట్ కార్డు ఉద్యమా లు, సంతకాల సేకరణ వంటి ఉద్యమా లు చేయడం జరిగిందన్నారు. కార్మికులు పక్షాన అనేక ఉద్యమాలు చేయడం జరిగిందనారు. సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. బహిరంగ సభ లకు సంబందించిన కార్యాచరణ, సమీకరణ ఇప్పటికే పూర్తి అయిం దని వివరించారు. కేవ లం యర్రగొండపాలెం నియోజకవర్గం నుండి సుమారు 1000 మందిని తరలిస్తున్నట్లు తెలిపారు.

## వినాయక విగ్రహాలకు అనుమతులు తప్పనిసరి



రేపల్లె, మేజర్‌న్యూస్: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు అనుమతులు తీసుకోవాలని డి.ఎస్.పి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్. పి . మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేసేవారు అధికారుల సూచనలు పాటించాలన్నారు. పబ్లిక్ ప్రదేశాలలో ఏర్పాటు చేసే మండపాలు, పందిళ్లకు అనుమతుల కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారుల అనుమతులతో పాటు గ్రామ, పట్టణ స్థాయిలో సచివాలయ అధికారుల అనుమతులు పొందాలన్నారు. అనుమతులు పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. దరఖాస్తు పత్రంలో దరఖాస్తు దారుని పూర్తి పేరు, చిరునామా, ఆర్గనైజేషన్ పేరు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్, సర్కిల్, సబ్ డివిజన్ పరిధిలోకి వస్తుందనే వివరాలు తెలియజేయాలన్నారు.



## బార్ పాలసీపై అవగాహన

రేపల్లె మేజర్ న్యూస్:బార్ పాలసీ (2025-2028)రెస్టారెంట్ బార్ ల నూతన ప్రభుత్వ విధానాలను అందరికి వివరించి లాటరి పద్ధతిలో ఎంపిక ప్రక్రియ ఉంటుందనిప్రోహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు,ప్రోహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్( ఎఫ్. ఏ.సి) బి. వెంకటేశ్వర్లు ఆశవాహులకు అవగాహన కల్పించారు. శుక్రవారం రేపల్లె కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ లాటరీ పద్ధతి ద్వారా అంతా పారదర్శకంగా నిర్వహిస్తామని ప్రతి ఒక్కరు బార్ పాలసీపై అవగాహన కలిగి దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. ప్రతి ఒక్కరిని రెస్టారెంట్ బార్ ల కొరకు అప్లికేషను వేయు దిశగా ప్రోత్సహించారు. ఏ 4 షాపు, రియల్ ఎస్టేట్, రెస్టారెంట్ ల నిర్వాహకులుతో ఆసక్తి పరులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో రేపల్లె ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ దివాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ప్రమాదకర రహదారులతో ప్రజల అవస్థలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో పామూరు వెళ్లే ప్రధాన రహదారి అదేవిధంగా డిజిపేట వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా తయారై వాహన దారులు ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడం గమనార్హం. సిఎస్ పురం పట్టణంలో పామూరు వెళ్లే రహదారి గాలిమిషన్ దగ్గర నుండి పెట్రోల్ బంకుల వరకు అదేవిధంగా డిజిపేట వెళ్లే రహదారి బెల్లంకొండ కళాశాల సమీపంలో రహదారి చినుకుపడితే గుంతలు గుంతలుగా బురదమయం కావడం అంతేకాకుండా బికెవి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి సంభందించిన భారీవాహనాలు



ప్రతినిత్యం రాకపోకలు సాగిస్తుం డటం వలన రహదారులు అస్తవ్యస్తంగా తయారై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా పామూరు వెళ్లే రహదారి గాలిమిషన్ దగ్గర డ్రైనేజీ కాలువలు చిన్నవిగా ఉండటం చెత్తాచెదారం పేరు కుపోవడం తో డ్రైనేజీ కాలువల నీరు రహదారిపైకి వచ్చి దుర్గంధభరిత వాసన రావడం స్థానికంగా నివసిస్తున్న ప్రజలకు అదేవిధంగా వాహనదారులకు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ వారు పట్టించుకోకపోవడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు పంచాయతీ వారు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను శుభ్రంచేసి రహదారి గుంతలు లేకుండా మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.



## స్వామిత్వ సర్వేపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లాలో స్వామిత్వ సర్వేపై కలెక్టర్ జె. వెంకట మురళి శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో డ్రోన్ సర్వే పనులను వేగవంతం చేయాలని, పూర్తయిన గ్రామాల్లో హక్కు పత్రాలను త్వరితగతిన పంపిణీ చేయాలని ఆదేశించారు. ?సర్వేలో తలెత్తే వివాదాలు, అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సర్వే ద్వారా ప్రజలకు తమ ఆస్తులపై స్పష్టమైన హక్కులు లభిస్తాయని, తద్వారా వారు బ్యాంకుల నుండి సులభంగా రుణాలు పొందవచ్చని కలెక్టర్ వివరించారు. పంచాయతీలకు సొంత ఆదాయాన్ని పెంచుతుందని ఆయన తెలిపారు. ?ఈ సమావేశంలో సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కనక ప్రసాద్, బాపట్ల ఆర్డీవో గ్లోరియ, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, డీపీవో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహ ఏర్పాట్లకు అనుమతులు తప్పనిసరి



నిజాంపట్నం, మేజర్ న్యూస్: ఈనెల 27వ తేదీన జరుగునున్న వినాయక చవితి పండుగ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు పోలీసులు, విద్యుత్ శాఖ, సచివాలయాలు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని నిజాంపట్నం ఎస్సై కందుల తిరుపతి రావు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ సింగిల్ విండో విధానంలో ఆన్లైన్లో దరఖాస్తుల ద్వారా అనుమతులు పొందాలన్నారు. దీనికి ఎటువంటి రుసుమం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. విగ్రహాలు ప్రతిష్ట చేసే తేదీ మరియు నిమగ్నం చేసే రోజు ఊరేగింపు ఏ వాహనంలో నిర్వహిస్తారో పొందుపరిచి అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు. నిబంధనల ప్రకారము ఉంటే క్యూ ఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని ఎన్ఓసి జారీ చేస్తామని ఆయన తెలియజేశారు.

## ముగ్గురు పేకాటరాయుళ్లు అరెస్ట్

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలంలోని ఈపూరు గ్రామ శివారులో కొందరు పేకాట ఆడుతున్నారని 112 కాల్ ద్వారా శుక్రవారం స్థానిక కొల్లూరు పోలీస్ స్టేషన్ కు సమాచారం రావడంతో, శరవేగంగా స్పందించిన కొల్లూరు ఎస్సై జానకి అమరవర్ధన్ తన సిబ్బందితో ఈపూరు గ్రామ శివారులో పేకాట శిబిరంపై మెరుపు దాడి చేసి పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 2,100 రూపాయల నగదు స్వాధీన పరచుకున్నారు. స్థానిక ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలమని కొల్లూరు ఎస్సై తెలిపారు. ఈరోజు స్థానిక ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 112 కు కాల్ చేసి అందజేసిన సంచారం మేరకు పేకాట శిబిరం పై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్సై తెలిపారు.



## మృతురాలికి ఆర్థిక సాయం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం,పల్లెకోన గ్రామ దక్షిణ హరిజనవాడలోని గుంటూరు శామ్యూల్ జాన్ భార్య అనారోగ్య కారణాల వలన మరణించారు. శామ్యూల్ జాన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా ఉండి,అనేక పార్టీ తరపు కార్యక్రమాల్లో పాల్గొంటారన్న కారణంగా మాజీ మంత్రివర్యులు, పాలిటి బ్యూరో సభ్యులు,ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు గారి సూచనల మేరకు పల్లెకోన తెలుగుదేశం పార్టీ నాయకులు పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు.తదనంతరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి వరప్రసాద్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని శామ్యూల్ జాన్ కు అందిం చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయన ప్రసాద్ సూరేపల్లి సొసైటీ డైరెక్టర్ వేజెంళ్ళ సోమశేఖరు,భట్టిప్రోలు మాజీ ఎంపీపీ వేజెంళ్ళ సతీషు మాజీ సర్పంచ్ మండవ రామకోటయ్య, యన్నం కోటేశ్వరరావు,ఎంపీటీసీ దున్న తిరుపతి బాబు,సిహెచ్ రఘుబాబు, రావూరి నవీను మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్య వాక్యాలు వ్యక్తిగత ప్రయోజనాలకు వద్దు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మానవ అభిప్రాయాలను కాకుండా దేవుని వాక్యాన్ని మాత్రమే నిష్కలం కముగా బోధించాలని, దుర్లాభానికి బోధి ంచవద్దు. సత్య వాక్యాన్ని తమ వ్యక్తిగత ప్రయోజనాలకు అనువదిం చుకోకుండా మనుషులు కల్పించే పద్ధతులు దైవోపదే శములని బోధించరాదని సువార్తికుడు డి యో హాన్ సూచించారు . మానవ లోకానికి ఏసు క్రీస్తు చూపించిన ప్రేమను ఆదర్శంగా తీసు కొని ప్రేమ కలిగి ఉండాలని ఆకాంక్షిం చారు. పెద్దదోర్నాల పాస్టర్ల, ఇవాంజలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశ సదస్సు శుక్రవారం జమ్మి దోర్నాలలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సమావేశ సదస్సుకు పాస్టర్ల యూని యన్ అధ్యక్షుడు బొప్పూరి ప్రభుదాస్ అధ్యక్షత వహించారు. దైవ సేవకుడు బరిగల దేవయ్య మాట్లాడుతూ సత్య వాక్యము విశ్వాసులను స్థిర పరుస్తుంది. దైవ సేవకులు సత్య వాక్యాన్ని మాత్రమే ప్రకటించా లని కోరారు. డైరెక్టర్ డిపి యేసయ్య మాట్లాడు తూ దేవున్ని ప్రేమించా లనేది మొదటి ఆజ్ఞ అయితే రెండవదిగా నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలనేది పరిశుద్ధ గ్రంధం బోధిస్తుందని, అందుకే దేవుని సువార్తను బోధించాలని కోరారు. ఈ సదస్సులో సువార్తికులు చాట్ల శ్యామ్, చాట్ల విజయ్, రవి, జి.బాబురావు, శాంతి వర్ధన్, అబ్రహం నాయక్, గౌతం ఎల్లయ్య, సింగ ఏసు, సింగా ఆవులయ్య, సన్నపోగు పోలయ్య, తంగిరాల సురేష్, బాల యేసు, కిన్నెర సాత్విక్ పలువురు స్వార్ధకులు పాల్గొన్నారు.

## వెంకటనారాయణ ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మానవతావాది మెగాస్టార్ చిరంజీవి అని చిరంజీవి వీరాభిమాని ఆకుల వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన సందర్భంగా చిరంజీవి వీరాభిమాని అయిన ఆకుల వెంకట నారాయణ ఆధ్వర్యంలో కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ వేడుకలలో కేక్ కట్ చేసి పంచి పెట్టారు.మెగా స్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల వెంకటనారాయణ మాట్లాడుతూ చిరంజీవి అంటే తెలియని వారు ఉండరు ఎందుకంటే ఈయన సినీ పరిశ్రమలోనే కాకు ండా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న మహోన్నమైన వ్యక్తి కష్ట కాలంలో ఆదుకునే మనసు అతని నైజం. కష్టాల్లో ఉన్నవారికి సాయం చేయాలని సంకల్పం దృఢత్వం కలిగిన వ్యక్తి. ఎందుకంటే ఆయన చేసిన సేవ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుంది అదే బ్లడ్ బ్యాంక్.అనారోగ్యంతో ,రోడ్డు ప్రమాదంతో జరిగిన కొంతమందికి బ్లడ్ అవసరమయ్యే క్రమంలో ఈ బ్లడ్ బ్యాంకు తో ఆయన అందించి ఎన్నో కుటుంబాలకి అండగా నిలిచే విధంగా ఒక స్థాపించడం చాలా అన్నిటికన్నా ఆయన మనసు ఎంత ఒదిగి ఉండే లక్షణం ఎవరు ఎదురుపడిన చిన్న చిరునవ్వుతో చేతులెత్తి నమస్కరించే సంస్కారం కల వ్యక్తి చిరంజీవి అని ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన గురించి ఎన్నో సేవలు చేసి ప్రజల హృదయాలు గెలుచుకున్న వ్యక్తిని ఆయన కొని అడిగారు.ఈ కార్యక్రమంలో సురేంద్ర, తాజు, శ్రీనివాస్ రెడ్డి నాగిరెడ్డి నాగరాజు కొండయ్య, గోపి ,అజయ్, వాసు వీరాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి కృషిచేయాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో కృషిచేయాలని పలువురు అధికారులు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లుకు పంచాయతీ పురోగతిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు అవసరమైన మౌళికవసతులు గుర్తించి ప్రణాళికలు తయారు చేసుకుని అందుకనుగుణంగా పంచాయతీల అభివృద్ధికి కృషిచేయాలని అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వాహణపై ప్రత్యేకదృష్టి పెట్టి గ్రామాలను చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యల్.బ్రహ్మయ్య, ఎంఇఓ ప్రసాదరావు, ఎపియం లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపిడిఓ రమణయ్య, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించిన కలెక్టర్

సూర్యా ప్రతినిధి బాపట్ల: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, విభిన్న ప్రతిభవంతుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ఎస్సీ, ఎస్టీ, విభిన్న ప్రతిభావంతుల కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశారు. ప్రతి నెల నాలుగో శుక్రవారం ఎస్సీ ఎస్టీ విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ గ్రీవెన్స్ లో ప్రధానంగా పెన్షన్ నిలుపుదల జరిగిందని పునరుద్ధించాలని అర్జీలు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రి వెరిఫికేషన్‌లో తొలగించిన వికలాంగుల పింఛన్ దారులకు మరో అవకాశం కల్పిస్తామన్నారు. విబిన్న ప్రతిభావంతులు పెన్షన్ల కొరకు మండల ఎంపీడిఓ లు,మున్సిపల్ కమిషనర్ల దగ్గర అప్పీల్ చేసుకోవచ్చున్నారు. విభిన్న ప్రతిభావంతులకు తిరిగి వెరిఫికేషన్ ద్వారా పింఛన్లు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మెగాస్టార్ పుట్టినరోజు సంబరాలు

పామూరు, మేజర్‌న్యూస్: మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు మండల చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు సందాని ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. అభిమానులు, నాయకులు, కూటమి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. సింగిల్ విండో ఛైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, జనసేన మండల కార్యదర్శి దర్శి ఏడుకొండలు, బిజెపి రాష్ట్ర నాయకులు కొండిశెట్టి వెంకట రమణయ్య, వరికుంటపాడు సొసైటీ డైరెక్టర్ వెంకట్, కూటమి నాయకులు హాజరై కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సందాని మాట్లాడుతూ చిరంజీవి ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, సినీ రంగంలోనూ రాజకీయాల్లోనూ ఆయన శిఖరాగ్ర స్థాయిలో నిలిచారని కొనియాడారు. వేదిక మొత్తాన్ని అభిమానుల జయహో మెగాస్టార్ జయహో నినాదాలు మార్మోగించాయి.

# జార్జ్ ఫార్మసీ కళాశాలలో 21వ గ్రాడ్యుయేషన్ డే






మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: జార్జ్ ఫార్మసీ కళాశాలలో 21వ గ్రాడ్యుయేషన్ డేను శుక్రవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమానికి ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ హరి బాబు ముఖ్య అతిథిగా విచ్చేసారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన గ్రాడ్యుయేషన్ డే ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, విద్యార్థులు మంచి పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని, సమాజంలో బాధ్యతాయుత పాత్ర పోషిస్తూ భవిష్యత్తు ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ కూడా విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ, ఫార్మసీ రంగంలో గ్రాడ్యుయేషన్ తర్వాత ఎదురయ్యే ఉద్యోగ అవకాశాలను వివరించారు. అలాగే అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి భవిష్యత్తు అడుగు ముందుకై ధైర్యం కలిగించారు. విద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ దేశ ప్రసన్నకుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీకాంత్, అక్కడ మీకు డైరెక్టర్ డాక్టర్ సునీత, సిఓఈ డాక్టర్ అశోక్ బాబు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## పందిళ్ళపల్లి పంచాయతీలో ఫాగింగ్

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీలో శుక్రవారం దోమలు ఇతర కీటకాలను నియంత్రించేందుకు ఫాగింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రి మాట్లాడుతూ ఎంపీడీవో వై.రాజేష్ బాబు సూచన మేరకు పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా ఫాగింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలో దోమల పెరుగుదలను నియంత్రిం ఓచేందుకు పొగ రూపంలో మందును గ్రామంలోని పలు వీధుల్లో చెల్లించడం జరిగిందన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 13న లోక్ అదాలత్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సెప్టెంబర్ 13వ తేదీన గిద్దలూరు కోర్ట్ నందు జరగబోయే జాతీయ లోక్ అదాలత్ నందు ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టవలసినదిగా శుక్రవారం రెవిన్యూ,బ్యాంక్, బిఎస్ఎన్ఎల్, మున్సిపల్ అధికారులకు గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ , మండల న్యాయ సేవల కమిటీ చైర్మన్ ఏ.ఓంకార్ తెలియజేశారు. కోర్ట్‌ల వరకు వెళ్లని ప్రీలిటీగేషన్ కేసులను కూడా పరిష్కరించుకోవలసినదిగా తెలియజేశారు. కోర్టులలోని అన్ని రకముల సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు, గృహహింస కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు పరిష్కరించబడతాయని తెలియజేశారు. ఈ అవకాశమును కక్షిదారులు అందరు సద్వినియోగం చేసుకోవలసినదిగా జడ్జి తెలియజేశారు.

## 29వ రోజు కామాక్షి అమ్మవారి శ్రావణ మాస పూజలు





భట్టిప్రోలు,మేజర్ న్యూస్:మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శ్రావణమాసం చివరి రోజైన 29వ రోజు శుక్రవారం తూనుగుంట్ల వంశీకృష్ణ-గౌతమి దంపతులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కొలువై ఉన్న పార్వతి అమ్మవారి సన్నిధిలో శుక్ర వారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ మరియు సత్సంగము నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ శ్రావణమాసం ప్రారంభం శుక్రవారం అలాగే చివరి రోజు కూడా శుక్రవారం రావటం చాలా విశేషం. విశ్వశాంతి కొరకు శుక్ర వారోత్సవ కమిటీ వారి సహాయ సహకారాలతో కంచిలో కొలువై ఉన్న కామాక్షి అమ్మవారి యొక్క అనుగ్రహం పొందిన మూక శంకరులు అందించిన మూకపంచ శృతి లోని పాదారవింద శతకం పారాయణ మరియు ఆర్గళాదేవి స్తోత్రము నారాయణ పంచాక్షరి మరియు చంద్రశేఖర అష్టకం పారాయణ ఇంటింటా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప, మాటూరు గృహలక్ష్మి, మద్దుల నలిని,ఎండురి సూర్యప్రభ, దర్శి శశికళ,బూర్లె ధనలక్ష్మి, సుజాత,టీ కన్యాకుమారి,శ్రీవాణి, బూర్లె హేమ పద్మ,ఈ నాగరాజ కుమారి, టి సుజాత,లక్ష్మీపార్వతి,కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఈనెల 27న వినాయక చవితి పండుగ సందర్భంగా కనిగిరి టౌను మరియు చుట్టుపక్కల గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు పోలీసు వారి అనుమతి తప్పకుండా తీసుకోవాలని ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు. పోలీస్ పర్మిషన్‌కు దరఖాస్తు చేసుకునే వివిధ కమిటీ సభ్యులందరూ ఈనెల 23న శనివారం సాయంత్రం 5గంటలకు కనిగిరి స్టేషన్ నందు హాజరు కావాలని చెప్పారు. కమిటీ సభ్యులకు ఆన్లైన్ ద్వారా పర్మిషన్ తీసుకునే విషయం గురించి వివరంగా తెలుపబడునని చిన్న విగ్రహం నుండి పెద్ద విగ్రహం వరకు ప్రతి ఒక్కరు పర్మిషన్ తీసుకుని పండుగలను జరుపుకోవాలని కనిగిరి ఎస్సై టి.శ్రీరాం తెలియజేశారు.

# ఆర్టీసీ బస్టాండ్ స్థల ఆక్రమణపై తహసీల్దార్‌కు ఫిర్యాదు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు ఆర్టీసీ బస్టాండ్‌లో స్థలం ఆక్రమణపై ఒంగోలు డిపో మేనేజర్ ఘట్టమనేని శ్రీనివాసరావు శుక్రవారం మండల తహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డికి ఫిర్యాదు చేసి వినపత్రం అందజేశారు. తదుపరి తహసిల్దార్ స్థానిక విఆర్ఓ వెంకటస్వామిని ఆర్టీసీ అధికారుల వెంట సంతనూతలపాడు ఆర్టీసీ బస్టాండ్ స్థల ఆక్రమణ పరిశీలనకు పంపించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంగణంలో నిర్మాణాలను నిలిపివేయాలని ఈ మేరకు నిర్వాహకులను విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ వెంకటస్వామి ఆదేశించారు. ఒకటి రెండు రోజుల్లో ఆర్టీసీ బస్టాండ్ కు స్థానికులు గ్రందే కుటుంబీకులు లీజు పద్ధతిలో కేటాయించిన ఆక్రమణ స్థలానికి సర్వే శాఖ అధికారులు కొలతలు నిర్వహణకు రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తున్నారు. ఒంగోలు ఆర్టీసీ డిపో మేనేజర్ ఘట్టమనేని శ్రీనివాస రావు ఫిర్యాదు మేరకు ఆయా స్థలానికి సర్వే నిర్వహించినట్టు తాహ సిల్దారు నారాయణరెడ్డి పేర్కొన్నారు. సంతనూతలపాడు మాజీ సర్పంచ్ శిఘాకొల్లి నరసింహ స్వామి ఆధ్వర్యంలో సంతనూతలపాడు గ్రామ అభ్యున్నతకు గ్రందే కుటుంబీకులను స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నిమిత్తం లీజు పద్ధతుల్లో స్థలం ఇవ్వాలని కోరడంతో అందుకు వారు అంగీకరించి ఆయా స్థలాన్ని లీజుకు ఆర్టీసీ వారికి ఇచ్చారు. అయితే ఈ స్థలంలో ఆక్రమణలు జరుగుతున్నట్టు ఆయా లీజు దారులు ఒంగోలు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. సదరు డిపో మేనేజర్ శ్రీనివాస రావు తో కూడిన బృందం లీజు దారులతో శుక్రవారం సాయంత్రం సంతనూతలపాడు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ స్థలంలో చాలా మేరకు ఆక్రమణకు లోనైనట్టు, ఇందులో అక్రమ కట్టడాలపై డిపో మేనేజర్ శ్రీనివాసరావు పరిశీలించి తదుపరి సంతనూతలపాడు తాహసిల్దార్ నారాయణ రెడ్డి కి దీనిపై ఫిర్యాదు చేశారు. ఒంగోలు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు వెంట అసిస్టెంట్ డిపో మేనేజర్ ఎల్. కోటేశ్వరరావు, సూపరింటెండెంట్ ఫణి కుమార్, స్థల లీజు దారులు ఆక్రమణ స్థలాన్ని పరిశీలించిన వారిలో ఉన్నారు.



## తీరప్రాంత భద్రతపై సామాజిక అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దపట్టపు పాలెం గ్రామంలో విశాఖపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ వారి ఉత్తర్వుల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శివన్నారా యణ అధ్యక్షతన తీర ప్రాంత భద్రతపై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సముద్రంలో వేటకు వెళ్లినప్పుడు కొత్త వ్యక్తు లు,బోట్లు కనిపించిన ఏవైనా ఆపదలకు గురైన వెంటనే కోస్టల్ సెక్యూరిటీ టోల్ ఫ్రీ నెంబర్ 1093కి, కోస్ట్ గార్డ్ టోల్ ఫ్రీ నెంబర్ 1554కి రామాయపట్నం సిఎస్ పిఎస్‌కి తెలియపరచాలన్నారు. బోట్స్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని,బోటు పైభాగం పసుపు రంగు క్రింది భాగం నీలిరంగు వేయాలని, వేటకు వెళ్లేటప్పుడు లైఫ్ జాకెట్స్ లైఫ్ బాయ్స్ ని ఖచ్చితంగా తీసుకొని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఈశ్వరయ్య, పెద్ద పట్టపుపాలెం సర్పంచ్ ఆవల జయరామ్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కె.బ్రహ్మనాయుడు, రెవెన్యూ, మత్స్యశాఖ, సచివాలయ సిబ్బంది, గ్రామ కాపులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల పురోగతి సూచిక 2.0పై ఎంపిడిఓ పూర్ణచంద్రరావు అధ్యక్షతన పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ జె.ప్రభాకరరావు మరియు మండల అధికారులు పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సుస్థిర అభివద్ధి, లక్ష్యాలు సాధించే దిశగా థిమ్‌లకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పూర్ణచంద్రరావు, ఇవోపిఆర్డి సుధాకర్, తహశీల్దార్ ప్రభాకరరావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

పామూరు, మేజర్‌న్యూస్: మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. నారాయణపురంలోని జిఎంఆర్ పీజీలో జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఆకుపాటి ఆధ్వర్యంలో బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో కర్ణాటక రాయల్ పీపుల్స్ ఫ్రంట్ అధ్యక్షులు మంజునాథ్ రాయల్, జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మహేంద్ర, పాలపర్తి రాంబాబు తదితర ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.



## పీడీసీసీ చైర్మన్ సన్మానించిన వల్లపునేని సుబ్బయ్య

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పిడిసిసి చైర్మన్ కామేపల్లి సీతారామయ్యను నాగంబాట్లపాలెం సొసైటీ చైర్మన్ వల్లపనేని సుబ్బయ్య, కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి రమణారెడ్డి, వెంకటరెడ్డి, తూర్పు గంగవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు కనిశెట్టి రామ లక్ష్మయ్య, జాస్తి గిరికృష్ణ, ఆదినారాయణ పాల్గొన్నారు.

## ఏలూరివారిపాలెంలో 'బాబు షూరిటీ మోసం గ్యారెంటి'

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని ఏలూరివారిపాలెం గ్రామంలో "బాబు షూరిటి మోసం గ్యారంటీ" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున హాజరయ్యారు. నాగార్జున మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసింది కనుక, గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ఈ మోసాన్ని తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు,. అనంతరం కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను తెలియపరిచే క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించారు, అనంతరం వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి. పి., యద్దనపూడి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, రైతు విభాగం అధ్యక్షులు నల్లూరి రామచంద్ర రావు, స్థానిక నాయకులు ఏలూరు సుబ్బారావు, గ్రామ సర్పంచ్ ఏలూరి శ్రీలక్ష్మి సురేష్, కల్చరల్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు మక్కెన రాజేంద్ర కుమార్, మేదరమెట్ల పిచ్చయ్య, మన్నం సుబ్బయ్య, మెదరమెట్ల సుబ్బారావు ఏలూరు హరిప్రసాద్, ఏలూరు అశోక్, ఏలూరు కోటయ్య, స్థానిక నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## ఉపాధ్యాయ నియామకాలలో ప్రభుత్వ నూతన విధానాన్ని ఉపసంహరించుకోవాలి

### డిఈవో కిరణ్‌కుమార్‌కి పిడిఎస్‌యు బృందం వినతి




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ నియమకాల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన విధానాలను ఉపసంహరించుకోవాలని, డీఎస్సీ మెరిట్ లిస్టు, జిల్లాల వారీగా కటాఫ్ ప్రకటించిన తర్వాతనే సెలెక్ట్ అయినా ఫైనల్ లిస్ట్ విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్. రాజశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నాడు ఒంగోలులోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో ఎస్. కిరణ్ కుమార్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 16,413 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ ప్రక్రియను నిర్వహించింది. ఇటీవలే డీఎస్సీ ఫలితాలను వెల్లడించింది. గతంలో డీఎస్సీ ఫలితాలు విడుదల చేసిన తర్వాత మెరిట్ జాబితాను ఇచ్చేవారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా నాయకులు పి.చంద్రశేఖర్, ఎస్. పవన్, టి.తేజ తదితరులు పాల్గొన్నారు.

## పెరటి తోటల పెంపకాలపై అవగాహన



బల్లికురవ, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయ విభాగం ద్వారా పెరటి తోటల పెంపకం వలన సంపూర్ణ ఆరోగ్యకరమైన ఆకుకూరలు లభ్యమవుతా యని పకృతి వ్యవసాయ విభాగం ఐసిఆర్పీ కొణిదెన శ్రీదేవి తెలిపారు.శు క్రవారం మండలంలోని కొణిదెన యూనిట్ బల్లికురవ గ్రామంలో ఏటీఎం మోడల్‌లో పకృతి వ్యవసాయంతో ప్రతీ ఇంటా పెరటి తోటలు పెంచాలని ఆమె సూచించారు. దీని వలన ఎటువంటి క్రిమిసహారిక మందులు వాడని కాయగూరలు లభిస్తాయని వీటి వినియోగం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని శ్రీదేవి డ్వాక్రా మహిళలకు వివరించారు. ఇందులో భాగంగా ఏటీఎం అనే కార్యక్రమం ద్వారా 20 సెంట్లలో అనేక రకాల కూరగాయలు, పండ్లు సాగు చేస్తూ ప్రతి నెలా కనీసం రూ.10-25 వేల ఆదాయం పొందే మార్గం ఉందన్నారు. చిన్న, సన్నకారు రైతులకే కాదు,భూమిలేని వ్యవసాయ కార్మికులకూ పెరటి తోటలు వరం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్లికురవ వివోఏ మరియమ్మ, మహిళా సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో నిత్య చైతన్యాన్ని రగిలించేది కళలే



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒక్కరోజైనా ఒక్కసారైనా కమ్యూనిస్టుగా బతుకు మిత్రమా.. ఆ గొప్ప నీకు తెలుస్తుంది మిత్రమా... గత కొన్నేళ్లుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఈ పాట వినిపించని గ్రామం లేదంటే అతిశయోక్తి కాదు. ఎర్రజెండా పార్టీలకు ఈ పాట జాతీయ గీతంగా మారింది. ప్రతి సభలోనూ ఈ పాటను ఆలపించడం తప్పని ఆనవాయితీగా మారింది. ఈ పాటను రచించిన బాబ్జి ఇవాళ ఒంగోలుకు వచ్చారు. సిపిఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న కళా ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా పాల్గొనేందుకు వచ్చిన ఆయన మీడియతో మాట్లాడారు. సామాన్య ప్రజలను మాట్లాడే పరిస్థితులు లేకుండా చేశారని, కవులు, కళా కారులే ప్రజల గొంతుకలను వినిపిస్తున్నారని చెప్పారు. అధికార రాజకీయాలు చేయకుండా కమ్యూనిస్టు పార్టీలు ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్నాయని చెప్పారు. చట్ట సభలలో కమ్యూనిస్టులు లేకపోవడం వలన ఆయా పార్టీలకు కలిగే నష్టం ఏమి లేదని, ప్రజలకు, దేశానికే నష్టమని స్పష్టం చేశారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రజల్ని చైతన్యవంతం చేస్తామని తెలిపారు. ఇటీవల విడుదలైన పోలీసు వారి హెచ్చరిక చిత్రానికి పాజిటివ్ టాక్ ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు.

## ముందస్తు అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం సహకారంతో గురువారం గ్రో ఆర్గనైజేషన్ సిసి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఐఇసి క్యాంపెయిన్ కార్యక్రమం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు కరవదిలోని పిఆర్ఆర్ జెడ్పీహెచ్ ప్లస్ జూనియర్ కాలేజీ ఆవరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్ట్ ప్రతినిధి అయినటువంటి ఆర్. భవానీ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి కారకాలు ఎలా వ్యాపించదు హెచ్ఐవి లక్షణాలు అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా సమాజంలో ఎలాగా కలిసి జీవించాలో హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధము గురించి, సుఖ వ్యాధులు, చికిత్స గురించి, కండోమ్ ఉపయోగాలు గురించి హెచ్ఐవి యాక్ట్ 2017, ఏఆర్టి మందులు, ఏపిఎస్ఏసిఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలుపుతూ మీ ద్వారా తెలియని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.వి ఎన్. రవికుమార్ సహకారంతో కళాశాల సైన్స్ టీచర్ ఈ. లక్ష్మీ ప్రసన్న, ఏ. పద్మ ఫిలోమైనా, వి. అరుణ, ఎం. వెంకట్రావు, ఎస్‌కె బ్రాహ్మణి, ఎల్. శివాపార్వతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కూరగాయల సాగు రైతులకు అవగాహన

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని బుర్ల వారిపాలెం గ్రామంలో కూరగాయల పంటలపై సేంద్రియ సాగు పద్ధతులు గురించి ఆత్మ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిసిఎన్ఎఫ్ ఎన్ఎఫ్ఎ లక్ష్మీ ప్రసన్న హాజరై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు తమ కూరగాయల పంటలకు విత్తన శుద్ధి చేసుకుని నాటుకోవాలని తర్వాత ద్రవ జీవామృతంతో పంటను వృద్ధి చేయాలని తెలిపారు. పంటలకు పురుగు సోకినప్పుడు అజ్ఞాస్త్రంను పిచికారి చేసినట్లయితే పంటను కాపాడుకోవచ్చని తెలియజేశారు. చీరాల మండల వ్యవసాయ అధికారి పి.నిర్మల దేవి మాట్లాడుతూ రైతులు వంట కాలానికి ముందు ఆవు పేడతో ఘనజీవామృతం తయారు చేసుకొని వాడుకున్నట్లయితే రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎమ్ జ్యోతి, విఏఏ నీలిమ పాల్గొన్నారు.



## 'పంచాయతీ పురోగతి సూచికలపై శిక్షణ'



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయితీ పురోగతి సూచికలపై శిక్షణ కార్యక్రమము ఎంపీడీవో తేళ్ల.రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా పంచాయతీ అభివృద్ధి స్థాయిలను గుర్తించుటకు అనువుగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ యాప్‌లో ఇవ్వబడిన 554 సూచికలలో గ్రామ వాస్తవిక అంశాలను పొందు పరచవలసి ఉంటుందని తద్వారా దేశంలోని రెండు లక్షల 50 వేల గ్రామ పంచాయతీల పురోగతి వివరాలను అంచనా వేయటానికి సాధ్యమవుతుందని తద్వారా అభివృద్ధి సాధించిన అభివృద్ధి చెందుతూ ఉన్న వెనుకబడిన గ్రామ పంచాయతీలను గుర్తించి వాటిని అధిగమించే విధంగా ప్రణాళికలు సిద్ధపర చుకోవటానికి వీలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి నలమలపు. అంజమ్మ ముఖ్య అతిధులుగా పాల్గొని అందరు సమన్వయము తో పని చేసి మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.రవి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహారించారు.

## నూతన విధానాలపై అవగాహన



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఇటివల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన రెస్టారెంట్, బార్‌ల నిర్వాహణకు సంబంధించిన నోటిఫికేషన్‌ను అనుసరించి చీరాల ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని, రియల్ ఎస్టేట్, రిసార్ట్స్‌ల నిర్వాహకులుతో, ఆసక్తి పరులతో మీటింగ్ నిర్వహించడం శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్, కె.హేమంత నాగరాజు, డిప్యూటి కమీషనర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్, ఒంగోలు ఆదేశాల రెస్టారెంట్, బార్‌ల నూతన ప్రభుత్వ విధానాలను అందరికి వివరించమన్నారు. లాటరి పద్దతిలో ఎంపిక ప్రక్రియ ఉంటుందని, ప్రతి ఒక్కరిని రెస్టారెంట్, బార్‌ల కొరకు అప్లికేషను దాకలు చేసే విధానం ప్రోత్సాహస్తున్నాని చెప్పారు.

## గుంతలు పూడ్పించిన మన్నేపల్లి సొసైటీ అధ్యక్షులు సమర



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మన్నేపల్లి -లింగాల పాడు మధ్య రోడ్డులో భారీ గుంతలు పడి ద్విచక్ర వాహన దారులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ముండ్లమూరుకు తుర పాలెం, వితలాపురం మీదుగా వాహన రద్దీ ఎక్కువగా ఉండటం, ప్రయాణికులు సైతం అనేక ఇబ్బందులు పడుతున్నారు. మన్నేపల్లి గ్రామస్తుడైన టిడిపి నాయకులు, మన్నేపల్లి సోసైటీ చైర్మన్ గొంది రమణా రెడ్డి (నమర) వాహనదారుల, ప్రజల అవస్థలను గమనించి తన స్వంత నిధులతో రోడ్డులో గుంతలను పూడ్చాలని తరలించాడు. శుక్రవారం డోజర్ వాహనం పిలిపించి ఆయన స్వయంగా దగ్గర ఉండి ఆ గుంతలను పూడ్పించారు. నిత్యం రద్దీగా ఉండే దారిలో గుంతలను పూడ్పించిన సొసైటీ చైర్మన్ గొంది రమణారెడ్డి ( నమర)కు పలు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు నడుంబిగించండి: ఎంపిడివో




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామపంచాయతీలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఐక్యంగా శిక్షణా తరగతుల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధనకు నడుం బిగించాలని సంతనూతలపాడు ఎంపీడీవో డి సురేష్ బాబు కోరారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గ్రామ పంచాయితీ పురోగతి సూచిక పై జరిగిన శిక్షణా తరగతులు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీల్లో ప్రధా నంగా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలు ఏర్పాటు ముఖ్య అభివృద్ధి అని ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణా తరగతుల ద్వారా గ్రామపంచాయతీలను అన్ని రంగాల్లో ఉత్తమ అవార్డులు సాధనకు సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, గ్రామాల అభివృద్ధి అధికారులు పాటుపడాలని ఎంపీడీవో. సురేష్ బాబు కోరారు. సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, కార్యదర్శులు ఐక్యంగా గ్రామ పంచా యతీలు అభివృద్ధికి పాటుపడాలని సంతనూతల పాడు ఎంపీపీ. బుడంగుంట విజయ, జడ్పిటిసి. దుంపా రమణమ్మ తమ తమ ప్రసంగాల్లో కోరారు. గ్రామాల్లో నీటిని సంరక్షించుకోవాలని, తాగునీరు కలుషితం కాకుండా చూడాలని, తాగునీటి ట్యాంకులను 15 రోజులకు ఒకసారి శానిటేషన్ చేపట్టాలని, ప్రతిరోజు తాగు నీటిని క్లోరినేషన్ కార్యక్రమం నిర్వహించాలని, ఆర్డబ్ల్యూఎస్. జె. ఇ. బి.మధుసూదన్‌రావు ఈ శిక్షణ తరగతుల్లో పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన గ్రామంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని వేములపాడు ఆరోగ్యశాఖ ప్రతినిధి బి.శేషారావు శిక్షణ తరగతుల్లో వివరించారు. దోమలు నివారణ చర్యల కు ఆయన పలు చూచనలు ఇచ్చారు. 2023-24 శిక్షణ యాక్షన్ ప్లాన్ 2025-26 తయారీపై శిక్షణా తరగతుల్లో వివరించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు డిప్యూటీ ఎంపీడీవో రమణమ్మ,, మండల పరిషత్ ఏవో శారద, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సావిత్రి, పార్వతీ బాయ్, ఆర్డబ్ల్యూసీ జేఈ. మధుసూదన్ రావు, ఎన్ఆర్ఈజీ ఎస్ ఏపీవో వాసంతి, ఈసీ ఈశ్వరి, వైస్ ఎంపీపీలు. మండవ సులోచన, తన్నీరు రాగమ్మ లు, ఎంపీటీసీలు బడే వెంకట కృష్ణారెడ్డి, ఎల్.నాగేశ్వరరావు, సర్పంచులు ఎం.రామా నాయుడు, ఓ. బలరామిరెడ్డి, డి.రమణ, దర్శి నాగమణి, నాదెండ్ల మల్లయ్య, బొడ్డు రామారావు, ఈర్ల విజయలక్ష్మి, పి. శైలజ అమర్నాథ్, ఆరోగ్య శాఖ ప్రతినిధి శేషారావు, కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహ మండపాలకు అనుమతులు తప్పనిసరి : సిఐ




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో గ్రామాలలో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకుని ప్రజలు పోలీసుల అనుమతులు తప్పని సరి అని త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అస్సాన్ తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదేశాల ప్రకారము ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వినాయక చవితి పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా త్రిపురాంతకం మండల ప్రజలకు, ఉత్సవ కమిటీ సభ్యులు పాటిం చవలసిన నియమ నిబంధనలు వివరించారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుగా పోలీస్ శాఖనుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల న్నారు. పర్మిషన్ లేకుండా డిజెలు పెట్టి అనవసర అట్టహాశాలకు వెళ్లి గొడవలకు దారితీస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా పర్యావరణానికి ముప్పు కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో రూపొందించిన విగ్రహాలు కాకుండా సహజసిద్ధంగా మట్టితో తయారు చేసిన విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపినారు. విగ్రహ కమిటీ నిర్వాహకులు కమిటీగా ఏర్పడి, వారి వివరాలు, గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ స్టేషన్‌లో అందజేసి అందరూ స్టేషన్‌లో హాజరు అయ్యి సంతకాలు చేసి అనుమతి పొందాలని తెలిపారు. గ్రామాలలో కనీసం రెండు అడుగులు బొమ్మ పెట్టినా అనుమతులు తప్పనిసరి అని తెలియ జేశారు. అనుమతులు వున్న ప్రదేశాలలో మాత్రమే నిమజ్జనం చేయాలన్నారు. ఎవరైనా గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవున్నారు. రౌడీ షీటర్లు సాధ్యమైనంతవరకు నిమజ్జనానికి దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవున్నారు. ఈ కార్యక్రమంలో యస్ఐ శివబసవరాజ్‌తోపాటు మరికొందరు స్టాఫ్ పాల్గొన్నారు.

## యాభై యానాది కుటుంబాలకు జాబ్‌కార్డుల పంపిణీ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాల మేరకు చీరాల మండలం తోటవారిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని రామయ్య కాలనీలో నివసిస్తున్న 50 ఎస్టీ యానాదుల కుటుంబాలకు ఉపాధి హామీ పథకంలో భాగంగా జాబ్ కార్డులు ఎంపిడిఓ శివ నారాయణ మంజూరు చేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు యానాదుల కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ద్వారా లభించే అవకాశాలు లాభాలు వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, నిరుద్యోగ సమస్యను తగ్గించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈసందర్భంలో ఎంపీడీవో శివ నారాయణ తెలిపారు. అందరు యానాదులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని, ఉపాధి పనుల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షుడు దేవరకొండ రాము మాట్లాడుతూ, గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ఆచరణలోకి వస్తేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవు తుందని పేర్కొన్నారు. అటువంటి పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ దాసు, టి.ఏ. జయకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత, పంచాయతీ కార్యదర్శులు భారతి, పావని పాల్గొన్నారు.



## ప్రధానోపాధ్యాయుల సమావేశం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం శుక్రవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో జరిగినది. ఈ సందర్భంగా ఎంఇఓలు మాట్లాడుతూ విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన ఎఫ్ఏ పరీక్షలకు సంబంధించి మార్కులను కంప్యూటరీకరణ నమోదు చేయాలని అదేవిధంగా విద్యార్థులకు పంపిణీ చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లుకు బయోమెట్రిక్ పూర్తిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్నభోజనం నాణ్యతగా రుచికరంగా ఉండేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలని విద్యార్థులు ఉన్నత ప్రతిభ కనబరచే విధంగా విద్యాభోదన చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంఇఓలు ఆర్.కొండారెడ్డి, జె.ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ చురుకుగా ముందుకు రావాలి

పామూరు, మేజర్‌న్యూస్: పంచాయతీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ చురుకుగా ముందుకు రావాలని ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య పిలుపునిచ్చారు. శు క్రవారం పామూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పిఏఐ శిక్షణా కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె.సుందర్రామయ్య,కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామపంచా యతీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ జన్మదినోత్సవం కేజీబీవీలో సామగ్రి పంపిణీ



పామూరు, మేజర్‌న్యూస్: మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో శు క్రవారం సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు సందాని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులకు ప్లేట్లు, బాల్స్ అందజేశారు. పాఠశాలలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి అందరికీ తినిపించారు. సుమారు పదివేల రూపాయల విలువైన సామాగ్రిని అందించడం పాఠశాల విద్యార్థినుల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా ఫ్యాన్స్ అధ్యక్షుడు సందాని మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజును కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం అభిమానం యొక్క అసలైన అర్థమని చెప్పారు. విద్యార్థులు చదువులో రాణించాలని చిరంజీవి చూపించిన ప్రజాసేవా మార్గం అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ కటకం సజన, జనసేన మండల అధ్యక్షుడు దర్శి ఏడుకొండలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చిరు అభిమానుల సందడి



బాపట్ల, మేజర్‌న్యూస్: పద్మవిభూషణ్ డాక్టర్ కొణిదెల చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల బదిరుల పాఠశాలలో కేక్ కటింగ్ చేసి విద్యార్థి విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయడం చేశారు. సేవా అన్న మాటకు కొత్త ఒరవడి చుట్టి బ్లడ్ బ్యాంక్ ఐ బ్యాంక్ ఆక్సిజన్ సిలిండర్స్ వంటి ఎన్నో సేవలందించిన గొప్ప సేవమూర్తి మెగాస్టార్ చిరంజీవి అని గుర్తు చేశారు. నటుడుగా, గొప్ప సేవ మూర్తిగా సమాజంలో మంచి పేరు సొంతం చేసుకున్న మెగాస్టార్ అన్న ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమానుల సంఘం ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు



చీరాల, మేజర్‌న్యూస్: పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు చీరాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల ఏరియా వైద్యశాల బ్లడ్ బ్యాంక్ లో చిరంజీవి యువత మరియు జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేశాయిపేట నీలకంఠాపురం వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి,వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు జనసేన పార్టీ సీనియర్ నాయకులు మామిడాల శ్రీనివాసరావు, పందిళ్ళపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పోలకం చంద్రశేఖర్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, జనసేన పార్టీ పట్టణ నాయకులు అనుమకొండ కిషోర్, పాలవలస శ్రీనివాస్, ఎరిచర్ల అశోక్ కుమార్, గోకుల్ కిరణ్ బాబు, గండి శేషు, భూపతి మనోజ్, తులం సాయి, బండి నాగరాజు, లక్కాకుల లక్ష్మి,, జ్యోతి, ప్రసన్న, శిల్ప, జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.



## వినాయకచవితిలోని వైజ్ఞానిక అంశాలపై అవగాహన

కంభం, మేజర్‌న్యూస్: వినాయక చవితి పండుగ సందర్భంగా నిర్వహించే పూజా కార్యక్రమంలోని వైజ్ఞానిక అంశాలను సంస్కృత అధ్యాపకుడు కె.వి.రమణారెడ్డి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించి, అవగాహన కలిగించారు. 9వ తరగతి సంస్కృత పాఠ్యపుస్తకంలోని "గణేశ చతుర్థ్యాః వైజ్ఞానికతా" అను పాఠ్యాంశ బోధనలో భాగంగా శుక్రవారం క్షేత్ర పర్యటన చేసి, మొక్కల నుండి ఇరవై ఒక్క రకాల పత్రాలను సేకరించి ఏకవింశతి పత్రపూజా విశేషాలను, సదరు పత్రాలలోని ఔషద గుణాల రహస్యాలను విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు.వినాయక వ్రతకల్పములో ఈ పూజ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుందని, ఏకవింశతి పత్రాలైన మాచి,బిల్వ, దర్భ,దత్తూర, బ్రహ్మ దండి, తులసి, జామ, అరటి, చెరుకు, కనకాంబర, చంపక, అశ్వద్ధ,వట, అక్రూట్, జిల్లేడు, మామిడి, తామర, బాదం, దానిమ్మ, కరంజ, వాసపత్రాల న్నింటిలో అనేక ఔషధగుణాలు కలిగివుంటాయనీ, ఆయా కాలాలలో వచ్చే రోగాలను కాలానుగుణంగా నయం చేయడం ఈ పత్రాల ప్రత్యేకతనీ. గణనాథుని పూజలో భాగంగ మన పూర్వికులు 21 రకాల పత్రాలలోని ఔషధ గుణాలను మనకు పరిచయం చేసినట్లు విద్యార్థులకు వివరించారు.

## శాంతి భద్రతలకు సహకరించి పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు దోహదపడాలి: ఎస్ఐ



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రజలు శాంతి శాంతి భద్రతలకు సహకరించి పట్టణాభివృద్ధికి దోహదపడాలని ఎస్ఐ మురళి కోరారు. ట్రాఫిక్ సమస్య పట్టణంలో చాలా అధికంగా ఉంది. రోజురోజుకు ట్రాఫిక్ పెరగడంతో లా అండ్ లా అండ్ ఆర్డర్ సమస్యలు పెరుగుతున్నాయి పట్టణంలో చాలా విశాలమైన రోడ్లు ఉన్నాయి. కానీ అవి ఆక్రమణలకు గురయ్యాయి అంతేకా కుండా మున్సిపల్ డ్రైనేజీ కాలువలు కూడా ఆక్రమించుకొని ముందుకు రావడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. దానివల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి, షాప్ లో యజమానులు తమ షాపులు ముందు పార్కింగ్ ప్లేస్ ను ఏర్పాటు చేసుకోవాలని,కొందరు షాపులు ముందు కాలువలు ఆక్రమించారు దాన్ని దాటి బయటకు కూడా దాటి అక్రమించుకొని తోపుడు బండ్లు కు అద్దెకివ్వడంతో వాహనాలను పార్కింగ్ చేయటం వలన ట్రాఫిక్ సమస్యగా ఏర్పడుతుందని ఎస్ఐ తెలిపారు. షాప్ యజమానులు ప్రతి ఒక్కరూ తమ షాపుల ముందల పార్కింగ్ చలానా ఏర్పాటు చేసుకొని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అందుకు పోలీస్ శాఖకు సహకరించి పట్టణ అభివృద్ధికి దోహదపడాలని ఎస్ఐ మురళి కోరారు.

## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతాలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: శ్రావణ శుక్రవారం సందర్భంగాఉలవపాడులో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయములో ఆలయ కార్యనిర్వహణాధికారి వెలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని వరలక్ష్మి వ్రతా న్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చక్రవర్తుల రంగనాథచార్యులు, చంద్రమౌళి శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన

కంభం, మేజర్‌న్యూస్: కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం స్థానిక ఎస్సై నరసింహారావు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశంపై అవగాహన కల్పించి విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా తల్లిదండ్రులకు తాము చెప్పిన సూచనలు పాటించాలని విద్యార్థులకు ఎస్ఐ నరసింహారావు తెలిపారు.

## మండప ఏర్పాట్లకు సరైన అనుమతులు ఉండాలి: ఎస్ఐ




వేటపాలెం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ తుషార్ డ్యూటీ ఆదేశాల మేరకు వేటపాలెం ఎస్సై జనార్ధన్ ప్రజలకు వినాయక చవితి సందర్భంగా కొన్ని సూచనలు చేశారు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా భద్రతాపరమైన నియమ నిబంధనలతో జరుపుకోవాలని పబ్లిక్ ప్రదేశాల్లో అనుమతులు లేకుండా వినాయక మండపాలు పందిళ్లు ఏర్పాటు చేయవద్దని సింగల్ విండో విధానం ద్వారా సులభంగా అనుమతులు పొందాలని ఎస్ఐ ప్రజలకు తెలిపారు. సింగల్ విండో విధానం ద్వారా దరఖాస్తు చేసుకున్న అనుమతులు పొందే విధానాన్ని వివరిస్తూ జిల్లా ఎస్పీ ఇచ్చిన ప్రకటన విధానంలో దరఖాస్తు చేసుకున్న అవకాశం ఉందని కనక దరఖాస్తుదారుడు అతను ఫోన్ నెంబరు నిర్ధారణ కోసం ఇవ్వవలసి ఉంటుందని, ఓటీపీ ద్వారా దరఖాస్తు దరఖాస్తు పత్రంలో దరఖాస్తు దాని పేరు చిరునామా ఆర్గనైజేషన్ పేరు విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం అది పోలీస్ స్టేషన్ పరిధిలో వస్తుంది విగ్రహం సైజు ఎత్తు కమిటీ సభ్యుల పేర్లు ఫోన్ నెంబర్లు విగ్రహం ప్రతిష్ట చేసిన రోజు నిమజ్జనం చేసే తేదీ ప్రదేశం ఊరేగింపు నిర్వహిస్తున్నారు తదితర వివరాలు పొందుపరిచి సబ్మిట్ చేయాల్సిఉంటుందని తదుపరి పోలీసు వారు మండల ప్రదేశాన్ని తనిఖీ చేస్తారని నిబంధనల ప్రకారం ఉంటే పిఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని ఎన్ఓసి జారీ చేస్తారని తెలుపుతూ, జారీ చేసిన నిరబయంతర పత్రం ప్రింట్ తీసి గణేష్ మండపంలో కమిటీ వారు తప్పకుండా ఉంచాలని పోలీసు వారు సందర్శించిన సమయంలో పిఆర్ కోడ్ని స్కాన్ చేసి వారు నిర్వహించు కార్యక్రమాలకు అ నుమంతులు మరియు తగు భద్రత కలిగించేందుకు సహకారం అందుతుందని ఈ సందర్భంగా వినాయక మండప కమిటీ నిర్వాహకులకు సూచించారు.

## అనుమతులతో మండప ఏర్పాట్లు చేసుకోవాలి: ఎస్ఐ

వేటపాలెం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ తుషార్ డ్యూటీ ఆదేశాల మేరకు వేటపాలెం ఎస్సై జనార్ధన్ ప్రజలకు వినాయక చవితి సందర్భంగా కొన్ని సూచనలు చేశారు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా భద్రతాపరమైన నియమ నిబంధనలతో జరుపుకోవాలని, పబ్లిక్ ప్రదేశాల్లో అనుమతులు లేకుండా వినాయక మండపాలు పందిళ్లు ఏర్పాటు చేయవద్దని సింగల్ విండో విధానం ద్వారా సులభంగా అనుమతులు పొందాలని ఎస్ఐ ప్రజలకు తెలిపారు. సింగల్ విండో విధానం ద్వారా దరఖాస్తు చేసుకున్న అనుమతులు పొందే విధానాన్ని వివరిస్తూ జిల్లా ఎస్పీ ఇచ్చిన ప్రకటన విధానంలో దరఖాస్తు చేసుకున్న అవకాశం ఉందని కనక దరఖాస్తుదారుడు అతను ఫోన్ నెంబరు నిర్ధారణ కోసం ఇవ్వవలసి ఉంటుందని, ఓటీపీ ద్వారా దరఖాస్తు దరఖాస్తు పత్రం లో దరఖాస్తు దాని పేరు చిరునామా ఆర్గనైజేషన్ పేరు విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం అది పోలీస్ స్టేషన్ పరిధిలో వస్తుంది విగ్రహం సైజు ఎత్తు కమిటీ సభ్యుల పేర్లు ఫోన్ నెంబర్లు విగ్రహం ప్రతిష్ట చేసిన రోజు నిమజ్జనం చేసే తేదీ ప్రదేశం ఊరేగింపు నిర్వహిస్తున్నారు తదితర వివరాలు పొందుపరిచి సబ్మిట్ చేయాల్సిఉంటుందని తదుపరి పోలీసు వారు మండల ప్రదేశాన్ని తనిఖీ చేస్తారని నిబంధనల ప్రకారం ఉంటే క్యూ ఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని ఎన్ఓసి జారీ చేస్తారని తెలుపుతూ, జారీ చేసిన నిరబయంతర పత్రం ప్రింట్ తీసి గణేష్ మండపంలో కమిటీ వారు తప్పకుండా ఉంచాలని పోలీసు వారు సందర్శించిన సమయంలో క్యూ ఆర్ కోడ్ని స్కాన్ చేసి వారు నిర్వహించు కార్యక్రమాలకు అ నుమంతులు, తగు భద్రత కలిగించేందుకు సహకారం అందుతుందని ఈ సందర్భంగా మండప కమిటీ నిర్వాహకులకు తెలియజేశారు.

## తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి: చైర్మన్ పిచ్చయ్య



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మున్సిపల్ పరిధిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చియ్య అధికారులను ఆదేశించారు. 6,7వార్డులో మున్సిపల్ చైర్మన్ నారపుసెట్టి పిచ్చయ్య శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ నారపుసెట్టి పిచ్చయ్య ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు తాగునీటి పైప్ లైన్‌ను ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు. పలుచోట్ల వీధిలైట్లను ఏర్పాటుకు అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, డినకర్, రామకృష్ణ, మాల్యాద్రి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## క్విస్ విద్యార్థుల రక్తదానం

### రిమ్స్, బ్రహ్మ కుమారీస్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రిమ్స్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, క్విస్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. దాదాపు 110 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి అభినందించారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. దాది ప్రకాశమణీ 18వ వర్ధంతి సందర్భంగా భారతదేశం, నేపాల్ రెండు దేశాల్లో కలిపి బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో 100 గంటలలో అనగా 2 లక్ష యూనిట్లు సేకరిస్తున్నట్లు బ్రహ్మకుమారీస్ తెలియజేశారు. దాంట్లో భాగంగా క్విస్ ఇంజనీరింగ్ కళాశాల వారి సహకారంతో ఇక్కడ కూడా శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సృష్టించే దిశగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈసందర్భంగా క్విస్ కళాశాల యాజమాన్యానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల్లో సేవాభావం నింపే ఇలాంటి కార్యక్రమాలు చేయడం అద్భుతం అని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని కల్చరల్స్, ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో రిమ్స్ కి చెందిన డాక్టర్ వినీల, రేవతి, మాధవి, బ్రహ్మకుమారీస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో పద్మ విభూషణ్ కొణిదల చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. చిరంజీవి చేసిన పలు సేవా కార్యక్రమాల గురించి కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి చిరంజీవికి జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పద్మ విభూషణ్ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సోదరుడైనటువంటి మెగాస్టార్ చిరంజీవి 70 పుట్టినరోజు దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఘనంగా నిర్వహించారు.

## కంది పంటలో రైతులకు శిక్షణ

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని కాకర్ల గ్రామంలో పొలంబడి కార్యక్రమం లో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ గ్రామసభ లో మండల వ్యవసాయ అధికారి జి శివగంగ ప్రసాద్ ఆధ్వర్యంలో కంది పంట వేసే ముందుగా రైతులు తమ పొలాలలో మట్టి నమూనాలు తీసుకోవాలని తెలియజేశారు. కంది పంట వేసే పొలాలలో ఒక ఎకరంనకు 10 నుంచి 15 నమూనాలను సేకరించి మొత్తం మట్టిని కలిపి నాలుగు సమభాగాలుగా చేసి ఎదురెదురు భాగాలను తొలగించి మిగిలిన రెండు భాగాలను కలపాలని ఇలా 500 గ్రాములు మట్టి వచ్చే విధంగా చేసుకుంటూ పోవాలని తీసుకున్న టువంటి మట్టిని శుభ్రంగా జల్లి పోసి మట్టి పరీక్ష కేంద్రాలకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఐఏ ఉమర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ 2.0పై ఒక్కరోజు శిక్షణ





తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి కొందరు అధికారులు దుమ్మా అధికారుల దుమ్మాతో శిక్షణ కార్యక్రమంలో ఖాళీ కుర్చీలతో దర్శనం ఇచ్చాయి. తర్లుపాడు మండల కేంద్రంలో ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో బి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎంపీపీ అధ్యక్షతన పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ 2.0 పై సర్పంచులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, ఇన్చార్జ్ ఎంపీడీవో బి. చంద్రశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నిలపించారు. ఎంపీడీవో బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి సూచికల ఆధారంగా పంచాయతీల పనితీరు అంచనా వేయడానికి రూపొందించిన పిఎఐ 2.0 ద్వారా పారదర్శక పాలన, జవాబుదారీతనం పెంపొందు తాయని, డేటా సేకరణ, విశ్లేషణ, మానిటరింగ్, ఉత్తమ పంచాయతీల ఎంపిక వంటి అంశాలను వివరించడం జరిగిందన్నారు. జిల్లా అధికారులు ఈ పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ 2.0 కార్యక్రమం నిర్వహించమని ఆదేశాలు జారీ చేసినప్పటికీ తర్లుపాడు మండల స్థాయి అధికారులు, తాసిల్దార్, ఏయస్ఓ, మహిళా పోలీసులు, మెడికల్ ఆఫీసర్, వ్యవసాయ అధికారులు, హౌసింగ్ ఏఈ, ప్రజాప్రతినిధులు మాత్రం జిల్లా అధికారుల ఆదేశాలు బేఖాతారు చేసి ఈ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి దుమ్మా కొట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కలుజువ్వలపాడు సర్పంచ్ శిఖామణి పాల్గొన్నారు.



## పాఠశాలకు వాటర్ ఫ్రిజ్ బహుకరించిన బిఆర్ ఆక్స్‌ఫర్డ్ యాజమాన్యం

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీటి అవసరం దృష్ట్యా కనిగిరి పట్టణంలోని బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల యాజమాన్యం వాటర్ ఫ్రిజ్ ను శుక్రవారం బహుకరించారు. పాఠశాలకు వాటర్ ఫ్రిజ్ ను బహుకరించిన బిఆర్ ఆక్స్ ఫర్డ్ యాజమాన్యాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్ రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు షేక్ షియాజ్, పి.రాంబాబు, జి.బాల భాస్కర్, బి.నరేంద్ర, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పురపాలకసంఘం కార్యాలయంలో శానిటరీ సెక్రెటరీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలో నూరుశాతం ఇంటింటి చెత్తను సేకరించి తడిచెత్త, పొడి చెత్త, ప్రమాదకరమైన చెత్తను వేరు చేయాలన్నారు. మురుగునీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, ఖాళీ స్థలములను గుర్తించి సదరు యజమానులకు నోటీసులు జారీ చేసి పిచ్చి మొక్కలు పెరగకుండా, నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, సచివాలయ శానిటరీ సెక్రెటరీల తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిషేధిద్దాం: ఆర్‌డిఓ కేశవర్ధన్‌రెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కనిగిరి డివిజన్ అధికారి కార్యాలయంలో బంగారు బాల్యం కనిగిరి డివిజన్ కమిటీ, ఐసిడిసి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహల నిరోధక చట్టం 2006 పై అవగాహన గోడ పత్రికను ఆర్‌డిఓ కేశవర్ధన్ రెడ్డి, కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రుల్లో అవగాహన లేక పోవడం వల్లనే చిన్నతనంలోనే పిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నారని ఆర్‌డిఓ అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్టు తెలిస్తే డయల్ 100, ఐసీడీఎస్ సీడీపీవో, చైల్డ్‌లైన్ 1098, తహసీల్దార్, సీడీపీవో, గ్రామ స్థాయిలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శులకు సమాచారం అందించవచ్చునని తెలిపారు. ఈ చట్టం ప్రకారం అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తరువాతే వివాహం చేయాల్సి ఉంటుంది. అలా కాదని పెళ్లి చేస్తే పెళ్లి కుమారుడికి, అతని తల్లిదండ్రులకు, పెళ్లికి హాజరైన వారికి, వివాహం చేసిన పురోహితులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుమతి,బంగారు బాల్యం కమిటీ సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్,ఎరువారిపల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## రహదారి ప్రమాదాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనాలపై వెళ్ళేటప్పుడు హెల్మెంట్ ధరించినట్లయితే ప్రాణాపాయం నుండి బయటపడ వచ్చునని కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ తెలిపారు .మునిసిపాలిటీ పరిధిలోని శంఖవరం గ్రామంలో డిఎస్పీ పల్లెనిద్ర చేశారు. ఈ సంధర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి అపరిచిత వ్యక్తులు గ్రామంలోకి వచ్చినప్పుడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గ్రామంలో గంజాయి వంటి మాదక ద్రవ్యాలు అమ్మడం ,ఉత్పత్తి చేయడం చట్టరీత్యా నేరమని చెప్పారు. పిల్లలు అటువంటి వాటి జోలికి వెళ్లకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామంలో వర్గ వైషమ్యాలు లేకుండా అందరూ అన్నదమ్ముల్లా కలిసి మెలసి జీవించాలని తెలియజేశారు.



## సమిష్టి కృషితోనే పంచాయితీలు అభివృద్ధి: ఎంపిపి తాటికొండ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రజా ప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితోనే పంచాయితీల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాయలయం సమావేశపు మందిరంలో శుక్రవారం పంచాయితీ అభివృద్ధి సూచికపై నర్పంచిలు, ఎంపీటీసీలు, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ సానికొమ్ము నత్యం ఆధ్వర్యంలో నమావేశం నిర్వహించారు. ఎంపీపీ తాటి కొండ శ్రీనివాస రావు అధ్యక్షతన సమావేశం నిర్వహిం చారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాలలో కనిపించాలని చెప్పారు.

## వృత్తి పన్నును రద్దు చేయాలి: డివిజన్ అధ్యక్షులు




కనిగిరి, మేజర్‌న్యూస్: ఎల్ఐసి ఏజెంట్లకు వృత్తి పన్నును రద్దు చేయాలని ఏజెంట్లు యూనియన్ ,ఏఓఐ ( సిఐటియుఅనుభంధ)అధ్యక్షులు బెజవాడ శివయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కనిగిరి ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం నందు వై బ్రహ్మయ్య అధ్యక్షతన యూనియన్ సమావేశం జరిగింది .ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి , ఏజెంట్లు సంక్షేమము కోసం, ఏఓఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి విజయం సాధించింది అన్నారు. జిఎస్టి రద్దు చేయాలని మొదటి నుంచి ఏవోఐ ఆధ్వర్యంలో అనేక రకాల పోరాటం నిర్వహించాలని తెలిపారు. బీమా సుగంను నిలిపియటంలో మరియు అనేక రకాల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదులోని ఐఆర్ డిఐఏ ఆఫీస్ వద్ద ,మరియు ఢిల్లీలోని జంతర్ మంత వద్ద మహా ధర్నా నిర్వహించామన్నారు . ఎల్ఐసి ని కాపాడాలని ఏజెంట్లను రక్షించాలని, నినాదంతో యూని యన్‌ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డివిజన్ నాయకులు సీఎం కొండయ్య, వీకే రావు, అనూక్, ఎస్.కొండలరావు, మీనిగ మధుసూదన్ రావు, లక్ష్మయ్య, కైపు వెంకటేశ్వర రెడ్డి, రాయళ్ళ సుబ్బరాయుడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలు పరిష్కారించేందుకే ప్రజా దర్బార్

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలను పరిష్కారిం చేందుకే చీరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని అని మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. స్థానిక కొత్తపేటలోని పార్టీ కార్యాలయలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్‌కు 135 అర్జీలు అందాయి. ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చర్యలు తీసుకుటారు అన్నారు. మొత్తం 135 అర్జీలు అందగా, వాటిలో పెన్షన్‌కు 20, ఇళ్ల స్థలాలకు 110, ఇతర సమస్యలకు 5 అర్జీలు లభించాయి. ఈ కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, కారంపూడి పద్మిని, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి: డీఎస్పీ

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసే వినాయక విగ్రహాలకు తప్పని సరిగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని ఒంగోలు డి.ఎస్.పి ఆర్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునే వారు ప్రభుత్వ అనుమతుల కొరకు కార్యాలయాల చుట్టూ తిరుగనవసరం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం గణేష్ ఉత్సవ్ డాట్ నెట్ అనే వెబ్సైట్ను ఏర్పాటు చేసిందని, ఈ ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా అనుమతులు పొందవచ్చును అన్నారు.

## నెరవేరిన స్వప్నం...

- సీఎం, ఎమ్మెల్యే ఏలూరికి గ్రామస్తుల కృతజ్ఞతలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: కొత్తగొల్లపాలెం ప్రజల ఏళ్లనాటి త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. సీఎం చంద్రబాబు హామీతో, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం కొత్తగొల్లపాలెం మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి డీఎంఎఫ్ నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రూ.25 లక్షలు మంజూరు చేసింది. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయితీ పరిధిలోని కొత్త గొల్లపాలెంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గ్రామంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నిధులతో పెద్దగంజాం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెం పైప్‌లైన్ విస్తరణ, ఇంటింటికీ త్రాగునీరు అందేలా పైప్‌లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించాయి. డీఎంఎఫ్ నిధులను కలెక్టర్ ఆమోదించడంతో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ సమస్యకు పరిష్కారం లభించనుండటంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి కుళాయితో నీటి సరఫరా చేసేలా కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే ఏలూరి కి ప్రత్యేక ధన్యవాదాలు” తెలిపారు.

## రీ సర్వే ఫేస్3 పై అవగాహన



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి గ్రామంలో కూడా రైతులందరికీ సదరు రీ సర్వే పైన అవగాహన కల్పించాలని రెవిన్యూ డిజిటల్ అధికారి రామలక్ష్మి సూచించారు శుక్రవారం స్థానిక తహసీల్దర్ కార్యాలయంలో నిజాంపట్నం మండలంల లో గల గ్రామ రెవెన్యూ అధికారులకు విలేజ్ సర్వేర్లకు రీ సర్వే ఫేస్ 3 పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి రైతుకు ఎల్పిఎం వచ్చేలా రోవర్ ద్వారా సర్వే చేయాలన్నారు రెవెన్యూ రికార్డులో సవరణలు, ఎవరైనా మరణించి ఉంటే వారి పేర్లు తొలగించడం మ్యుటేషన్ వంటివి నిర్వహించి ఎటువంటి పొరపాట్లు కు తావు లేకుండా నిబద్ధత పనిచేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు . తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు,డిప్యూటీ తహసీల్దార్ నిరంజన్ బాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాంబాబు సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.